# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ — జనశ్రేయస్సే మా ధ్యేయం



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 319, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -22 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం

**తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యం**

**బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు**

**పదేళ్ల తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది**



హైదరాబాద్: తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల మిగతా..2లో

## పన్నుల రూపంలో భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం: రేవంత్ రెడ్డి



జనాభా ఆధారిత పునర్విభజనను వ్యతిరేకిస్తున్నామన్న రేవంత్ రెడ్డి

పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్న సీఎం

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం.. 5.30 లక్షల మంది లీగల్ స్టేటస్ క్యాన్సిల్!




ఇప్పటికే అక్రమవలసదారులపై ట్రంప్ సర్కార్ ఉక్కుపాదం

ఇప్పుడు తాత్కాలిక వలసదారులపై ట్రంప్ కన్నెర్ర

దేశంలో తాత్కాలిక నివాస హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటన

# చంద్రబాబే నాకు స్ఫూర్తి

## చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం

## రాయలసీమ రతనాలసీమ కావాలి ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలి



అమరరావతి: ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటారని... చంద్రబాబే తనకు స్ఫూర్తి అని... ఆయన స్ఫూర్తితోనే తాను పని చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమని... ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పల్లె పండుగ విజయవంతం కావడానికి చంద్రబాబే కారణమని పవన్ కితాబునిచ్చారు. రాయలసీమలో నీటి కష్టాలు ఎక్కువగా ఉండేవని చెప్పారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదని అన్నారు. మే నెలలోపు లక్ష 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని... వర్షాల సమయంలో ఈ కుంటలన్నీ నిండితే ఒక టీఎంసీ నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్టు రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం బాగుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని... ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు అప్పగించిన శాఖలన్నింటినీ మిగతా..2లో

## డీలిమిటేషన్‌పై ప్రధానికి వైఎస్ జగన్ లేఖ




- జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలన్న జగన్
- దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని విన్నపం
- పార్లమెంటులో తీసుకునే విధాన నిర్ణయాలలో రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి

అమరావతి: నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న వేళ.. ?ప్రధాని నరేంద్ర మోదీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఓ లేఖ రాశారు. వచ్చే ఏడాది(2026) జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియలో ఆయా రాష్ట్రాల సీట్ల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలని ప్రధానిని వైఎస్ జగన్ కోరారు. "గత 15 ఏళ్లలో దక్షిణ రాష్ట్రాల్లో జనాభా బాగా తగ్గింది. కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపే అందుకు కారణమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మిగతా..2లో

## చెన్నైలో మాఫియా ముఠా సమావేశం జరుగుతోంది..

- రేవంత్ రెడ్డి, కేటీఆర్ అనుకొనే హాజరయ్యారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేననే విషయం తెలంగాణ ప్రజలు గుర్తించాలన్న కేంద్ర సహాయ మంత్రి
- ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి, స్టాలిన్ పునర్విభజన అంశాన్ని లేవనెత్తారని విమర్శ
- కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ చెప్పినట్లుగా బీఆర్ఎస్ చేస్తోందన్న బండి సంజయ్



హైదరాబాద్: చెన్నైలో జరిగిన మాఫియా ముఠా సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనుకొనే హాజరయ్యాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ అవినీతికి పాల్పడ్డవేనని, పలు కుంభకోణాల్లో ఇరుక్కుపోయాయని అన్నారు. మిగతా..2లో

## సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుంది

**జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదన్న స్టాలిన్**

**మన సమ్మతి లేకుండానే పార్లమెంట్ లో చట్టాల రూపకల్పన జరుగుతుందని వ్యాఖ్య**

**కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం మనం పోరాడాల్సి ఉంటుందన్న స్టాలిన్**



తమిళనాడు : జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ లో చేసే చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మిగతా..2లో



## ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేశాం

- మాజీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం 2019లో అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ బకాయిలను చెల్లించలేదు
- తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను నిలిపి వేశాడు

## ఆ వార్తలు కేవలం ఊహాగానాలు..

### లేఖ విడుదల చేసిన జనసేన



అమరావతి: చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన డీలిమిటేషన్ మీటింగ్‌కు ఏపీ నుంచి జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం జరుగుతోంది. కానీ, ఈ సమావేశంలో జనసేన తరఫున ఎవరు హాజరుకాలేదు. ఇదే విషయమై జనసేన పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా ఒక లేఖను విడుదల చేసింది.

## పునర్విభజన ప్రక్రియపై రాష్ట్ర శాసనసభలో

# త్వరలోనే తీర్మానం ఆమోదిస్తాం

## ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది

- ఐక్య కార్యాచరణ కోసం త్వరలో హైదరాబాద్‌లో తదుపరి సమావేశం ఏర్పాటు చేస్తాం
- పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి భారీ బహిరంగ సభను నిర్వహిస్తాం
- దక్షిణ భారతదేశ పౌరుల గళాన్ని బలంగా, ఐక్యంగా మొత్తం భారత దేశానికి వినిపిద్దా మని పిలుపు




హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు విభేదాలను పక్కనపెట్టి తమ వాటా దక్కించుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పునర్విభజన ప్రక్రియపై రాష్ట్ర శాసనసభలో త్వరలోనే తీర్మానం ఆమోదిస్తామని, అదే తరహాలో మిగతా రాష్ట్రాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చెన్నైలో నిర్వహించిన న్యాయమైన పునర్విభజన జాయింట్ యాక్షన్ కమిటీ తొలి సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగించే పునర్విభజనపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పునర్విభజన అంశంలో సమావేశంలో అనేక కీలక అంశాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి, దీనిపై ఐక్య కార్యాచరణ కోసం త్వరలో హైదరాబాద్‌లో తదుపరి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని చెప్పారు.

## తెలంగాణకు అర్ధ రూపాయి.. బీహార్ కేమో ఆరు రూపాయలా?

- కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి
- ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా నిధులు తిరిగిస్తోందని ఆరోపణ
- దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని ఫైర్



హైదరాబాద్: కేంద్రంలోని ఎన్డీయే కూటమి సర్కారు దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పెద్ద మొత్తంలో పన్నులు చెల్లిస్తోందని, తిరిగి పొందుతున్నది మాత్రం స్వల్పమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మిగతా..2లో



## ప్రశ్నించకుంటే చరిత్ర క్షమించదు

- చెన్నైలో డీఎంకే సమావేశానికి హాజరైన అనంతరం కేటీఆర్
- పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపు
- దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్షను చూపిస్తోందన్న కేటీఆర్
- జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్న కేటీఆర్

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..
# 5.30 లక్షల మంది లీగల్ స్టేటస్ క్యాన్సిల్!

అమెరికా: డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వలసల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే అక్రమవలసదారులపై ట్రంప్ సర్కార్ ఉక్కుపాదం మోపుతోంది. వారిని దేశం నుంచి వెళ్లగొడుతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు తాత్కాలిక వలసదారులపై ట్రంప్ కన్నెర్ర చేశారు. దేశంలో తాత్కాలిక నివాస హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సంచలన నిర్ణయంతో క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనిజులా దేశాలకు చెందిన దాదాపు 5.30 లక్షల మంది పౌరులు అమెరికా వీడనున్నారు. దాదాపు ఒక నెలలో వారిని దేశం నుంచి బహిష్కరించే అవకాశం ఉందని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం శుక్రవారం తెలిపింది. ఈ ఆర్డర్ 2022 అక్టోబర్ నుంచి అమెరికాకు వచ్చిన నాలుగు దేశాలకు చెందిన దాదాపు 5,32,000 మందికి వర్తిస్తుందని హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తెలిపారు. ఏప్రిల్ 24తో వారి లీగల్ స్టేటస్ రద్దవుతుందని వెల్లడించారు. ఫెడరల్ రిజిస్టర్‌లో నోటీసు ప్రచురించబడిన 30 రోజుల తర్వాత వారు తమ చట్టపరమైన హోదాను కోల్పోతారని తెలిపారు. కాగా, యుద్ధం లేదా ఇతర కారణాలతో అనిశ్చితి నెలకొన్న దేశాలకు చెందిన పౌరులకు ఈ హోదా ద్వారా అమెరికాలో తాత్కాలిక నివాసం కల్పిస్తారు.

# ట్విట్టర్ ఐకానిక్ బర్డ్ లోగోకు వేలంలో భారీ ధర..!

ఢిల్లీ: 2022 అక్టోబర్‌లో టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈఓ, ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ (ప్రస్తుతం ఎక్స్)ను కొనుగోలు చేసిన తర్వాత సంస్థలో చాలా మార్పులు చేసిన విషయం తెలిసిందే. వీటిలో ప్రధానమైనది సంస్థ లోగో. గతంలో ఉన్న బ్లూబర్డ్ లోగోను ఎక్స్‌తో రీ బ్రాండ్ చేశారు. అయితే, ఈ ఐకానిక్ బర్డ్ లోగోకు తాజాగా 'ఆర్ఆర్ ఆక్షన్' సంస్థ నిర్వహించిన వేలంలో భారీ ధర పలికింది. ఏకంగా 35వేల డాలర్లకు (రూ.30 లక్షలు) అమ్ముడైంది. 12 అడుగుల పొడవు, 9 అడుగుల వెడల్పు, 254 కిలోల బ్లూబర్డ్ లోగోను ఈ భారీ ధరకు విక్రయించినట్లు ఆర్ఆర్ ఆక్షన్ వెల్లడించింది. అయితే, ఈ లోగోను దక్కించుకున్న వ్యక్తి అభ్యర్థన మేరకు అతని వివరాలను వేలం సంస్థ బయటకు వెల్లడించలేదు.

# సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం

మొదటి పేజి తరువాయి

శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన కీలక కామెంట్లు చేశారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్ల తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అని కామెంట్ చేశారు. ఆనాడు బలవంతంగా ఆంధ్రాలో కలిపారు. తెలంగాణను ఇందిరాగాంధీ మోసం చేశారు. మోదీ నా మెడపై కత్తి పెట్టినా.. నేను వెనకడుగు వేయలేదు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు. అందరూ ఒక్కో కేసీఆర్ లా తయారు కావాలి. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవారు కాదు. కానీ, బీఆర్ఎస్ మాత్రం సింగిల్‌గానే అధికారంలోకి వస్తుంది. ఇది ఖాయం అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టని హామీలు కూడా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అని కేసీఆర్ అన్నారు.

# ప్రశ్నించకుంటే చరిత్ర క్షమించదు

హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని, డీలిమిటేషన్‌ను ప్రశ్నించని పక్షంలో చరిత్ర తమను క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్ కారణంగా తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ఈ విధానాన్ని అవలంబిస్తే అనేక నష్టాలు జరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉందని అన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేశాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను చెల్లించిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేశామని ఆయన గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం 2019లో అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ బకాయిలను చెల్లించలేదని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను నిలిపి వేశారని లోకేశ్ ఆరోపించారు. సగం పూర్తయిన పనులను ధ్వంసం చేశారని విమర్శించారు. ఇది ఆయన నిరంకుశ మనస్తత్వాన్ని చాటిచెప్పిందని అన్నారు. ప్రభుత్వం మారినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించడం సంప్రదాయమని లోకేశ్ చెప్పారు. విధ్వంస పాలనతో జగన్ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బ్రేక్ చేశారని విమర్శించారు. ప్రభుత్వం శాశ్వతమని, రాజకీయాలు ఎన్నికలు పూర్తయ్యేవరకేనని జగన్ ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు.

# చెన్నైలో మాఫియా ముఠా సమావేశం జరుగుతోంది..

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనుకొనే హాజరయ్యాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేననే విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ అవినీతికి పాల్పడ్డవేనని, పలు కుంభకోణాల్లో ఇరుక్కుపోయాయని అన్నారు. పలు కేసులకు సంబంధించి కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదని, కనీసం వారిని ముట్టుకునే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆయన అన్నారు. డీఎంకే నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ వెళ్లాయని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయని మండిపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభం కాలేదని, నియమ నిబంధనలు రూపొందించలేదని ఆయన తెలిపారు. ఆరు గ్యారెంటీల హామీల నుండి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు చేస్తోందని అన్నారు. డీఎంకే రూ. 1,000 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. అవినీతిమయ డీఎంకేకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చేందుకు తమిళనాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు స్టాలిన్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ సమావేశానికి హాజరైన పార్టీలన్నీ బీజేపీని బద్నాం చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు.

## సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన
# పౌరులుగా మనం బతకాల్సి వస్తుంది

చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ పై నిర్వహించిన ఈ భేటీ చరిత్రలో నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదని చెప్పారు. పార్లమెంట్ లో మన ప్రాతినిధ్యం తగ్గితే... మన అభిప్రాయాలను వ్యక్తపరిచే బలం తగ్గుతుందని అన్నారు. మన సమ్మతి లేకుండానే చట్టాల రూపకల్పన జరుగుతుందని చెప్పారు. మన ప్రమేయం లేకుండానే తీసుకునే నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాడాల్సి ఉంటుందని చెప్పారు. మన విద్యార్థులు అవకాశాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం దెబ్బతింటుందని చెప్పారు. మన సాంప్రదాయాలు ప్రమాదంలో పడతాయని స్టాలిన్ అన్నారు. దేశ జనాభాను తగ్గించాలన్న అప్పటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేయడంతో... దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రస్తుతం తగ్గిపోయిందని స్టాలిన్ చెప్పారు. ఇదే సమయంలో ఉత్తరాదిన కొన్ని రాష్ట్రాల జనాభా భారీగా పెరిగిపోయిందని తెలిపారు. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ రాలేదు సరికదా... ఇప్పుడు మనం రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని చెప్పారు.

# డీలిమిటేషన్‌పై ప్రధానికి వైఎస్ జగన్ లేఖ

మొదటి పేజి తరువాయి

వచ్చే ఏడాది(2026) జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియలో ఆయా రాష్ట్రాల సీట్ల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలని ప్రధానిని వైఎస్ జగన్ కోరారు. "గత 15 ఏళ్లలో దక్షిణ రాష్ట్రాల్లో జనాభా బాగా తగ్గింది. కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపే అందుకు కారణమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ దశలో జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ గనుక చేపడితే.. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ దక్షిణాది రాష్ట్రాల్లో నడుస్తోంది. ఇప్పుడున్న జనాభా లెక్కల ప్రకారం డీలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుంది. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడండి.. .. పార్లమెంటులో తీసుకునే విధాన నిర్ణయాలలో రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి. అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుంది. అందుకే దక్షిణాన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలి. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటున్నా. అటు లోక్‌సభ ఇటు రాజ్యసభలో.. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండే విధంగా రాబోయే నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు నిర్వహించాలని కేంద్రాన్ని కోరుకుంటున్నా" అని ప్రధాని మోదీని వైఎస్ జగన్ లేఖలో కోరారు. మరోవైపు డీలిమిటేషన్ ప్రక్రియపై కేంద్రంలోని బీజేపీకి తమిళనాడు అధికార పక్షం డీఎంకేకు మధ్య రాజకీయ సమరం జరుగుతోంది. ఈ క్రమంలో శనివారం(మార్చి 22న) తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత వైవీ సుబ్బారెడ్డి ఈ లేఖ సారాంశాన్ని డీంఎకేకు కూడా పంపించారు.

# పునర్విభజన ప్రక్రియపై రాష్ట్ర శాసనసభలో త్వరలోనే తీర్మానం ఆమోదిస్తాం

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్‌లో తదుపరి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని చెప్పారు. దక్షిణ భారతదేశ పౌరుల గళాన్ని బలంగా, ఐక్యంగా మొత్తం భారత దేశానికి వినిపిద్దామని పిలుపునిచ్చారు. "నియోజకవర్గాల పునర్విభజనపై మనందరిని ఏకతాటిపై తెచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి గౌరవ స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నా. 1971లో జనాభా నియంత్రణ పాటించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేశాయి. ఉత్తరాది పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయి. జీడీపీ, తలసరి ఆదాయం, వేగంగా ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి. కేంద్ర ఖజానాకు పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ, తిరిగి తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం. తమిళనాడు పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి చెల్లిస్తే తిరిగి 29 పైసలే వెనక్కి వస్తుంది. ఉత్తర ప్రదేశ్‌కు 2.73 రూపాయలు వెనక్కి వెళుతున్నాయి. బీహార్ రూపాయి చెల్లిస్తే 6.06 రూపాయలు వెనక్కి వెళుతున్నాయి. కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41 పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో మధ్య ప్రదేశ్ రూపాయి పన్ను రూపంలో కేంద్రానికి ఇస్తే వెనక్కి రూ.1.73 పైసలు వెళుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోంది. చివరకు జాతీయ ఆరోగ్య మిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకు 60 నుంచి 65 శాతం నిధులు దక్కుతున్నాయి. మనది ఒకే దేశం. మనం దానిని గౌరవిస్తాం. కానీ ఈ నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించం. ఎందుకంటే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలను కుదించడమే. మంచి ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలను ఈ ప్రక్రియ ద్వారా శిక్షిస్తోంది. ఈ అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా అడ్డుకోవలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా..

1). సీట్లు పెంచొద్దు. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. 1976లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆ రకంగానే పునర్విభజన చేపట్టారు. లేదంటే రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానతలు ఏర్పడేవి. 2001లో ప్రధానమంత్రి వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను కూడా ఇదే రకంగా చేపట్టారు. లోక్‌సభ సీట్లను అదే సంఖ్యలో ఉంచుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అదే విధంగా చేయగలరా? 2). జనాభా దామాషా ప్రాతిపదికను పునర్విభజన దక్షిణాది వ్యతిరేకిస్తోంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజనను చేపడితే దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ గళం కోల్పోతాయి. దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాదిలో ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించిబడుతుంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చలాయిస్తాయని అందరూ అంగీకరిస్తున్నారు. ఏ పరిస్థితుల్లోనూ ఈ ప్రతిపాదనను అంగీకరించకూడదు. 3) ప్రొరేటా విధానాన్నీ అంగీకరించలేం. ప్రొరేటా విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలగజేస్తుంది. ప్రొరేటా ప్రక్రియ కూడా రాజకీయ అంతరాలను పెంచుతుంది. ప్రొరేటా విధానాన్ని పాటిస్తే సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుంది. ఒక్క సీటు కూడా కేంద్రంలో ప్రభుత్వాలను నిర్దేశించగలదు. దేశంలో ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన అనుభవంలో ఉంది.

ఆమోదయోగ్య ప్రతిపాదనలు

మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎటువంటి మార్పు తీసుకురావద్దు. సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని చేయాలి. రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా పునర్విభజన చేపట్టాలి. రాష్ట్రాల్లోని నగరాలు, గ్రామాల్లోని జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్పు చేయాలి. తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య పెంచాలి. ప్రతి రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. లోక్ సభ స్థానాల పెంపును మరో 25 ఏళ్లపాటు వాయిదా వేయాలి. జనాభా నియంత్రణలో ప్రగతి సాధించిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించే విధానానికి కేంద్రం స్వస్తి చెప్పాలి. జనాభా దామాషా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టొద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించి దేశంలోని ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణాదికి అవకాశం ఇవ్వాలి. మంచి ప్రగతి సాధించిన దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్లలో మంచి వాటా ఇవ్వడం ద్వారా ఇతర రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, సుపరిపాలనపై దృష్టి సారించేలా చేయాలి.

ప్రధాన డిమాండ్లు

543 సీట్లు ఉన్న లోక్‌సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130. ఇది మొత్తం సీట్లలో 24 శాతం. పునర్విభజన తర్వాత ఏర్పడే నూతన లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం సీట్లు ఇవ్వాలి. దేశవ్యాప్తంగా 50 శాతం సీట్లను పెంచాలనుకుంటే అలా పెరిగే 272 సీట్లతో మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 815 అవుతుంది. ఇందులో 33 శాతం అంటే దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్లు 272 గా ఉండాలి. ఈ సీట్లను దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలకు ఇప్పుడున్న ప్రొరేటా ప్రాతిపదికన పంచవచ్చు. దేశంలో మిగిలిన సీట్లను ఉత్తరాది, ఇతర రాష్ట్రాలకు కేంద్రం పంచవచ్చు. అనుకున్న దానికంటే దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గిస్తే అది దేశ రాజకీయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వివరించారు.

# చంద్రబాబే నాకు స్ఫూర్తి



మొదటి పేజి తరువాయి

మే నెలలోపు లక్ష 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని... వర్షాల సమయంలో ఈ కుంటలన్నీ నిండితే ఒక టీఎంసీ నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్టు రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం బాగుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని... ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు అప్పగించిన శాఖలన్నింటినీ బలోపేతం చేస్తున్నానని చెప్పారు. ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామని అన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మంది ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4 వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని... ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగిందని పవన్ వెల్లడించారు. 100 మందికి పైగా జనాభా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామని చెప్పారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీటితో పాటు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

# తెలంగాణకు అర్ధ రూపాయి.. బీహార్ కేమో ఆరు రూపాయలా?

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పెద్ద మొత్తంలో పన్నులు చెల్లిస్తోందని, తిరిగి పొందుతున్నది మాత్రం స్వల్పమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఇస్తే, కేంద్రం కేవలం 42 పైసలు మాత్రమే తిరిగిస్తోందని విమర్శించారు. అదే బీహార్ కు మాత్రం రూపాయికి ఏకంగా 6 రూపాయలు తిరిగిస్తోందని చెప్పారు. ఈమేరకు శనివారం చెన్నైలో స్టాలిన్ సర్కారు ఏర్పాటు చేసిన అఖిలపక్ష భేటీలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. పన్నుల చెల్లింపు విషయంలో తెలంగాణతో పాటు తమిళనాడు (రూపాయికి 26 పైసలు), కర్ణాటకకు (రూపాయికి 16 పైసలు) మాత్రమే అందుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ కు (రూపాయికి రూ. 2.03), మధ్యప్రదేశ్ కు (రూపాయికి రూ.1.73) అందుతున్నాయని తెలిపారు. 'తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో రాణిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు చేటు చేస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ కు తెలంగాణ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విధానంలో పారదర్శకత లోపించిందని, దీనివల్ల రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం ఏర్పడుతుందని రేవంత్ రెడ్డి చెప్పారు. దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లు పెంచవద్దని, సీట్ల పెంపుతో సంబంధంలేకుండా అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. 1976 లో కూడా లోక్ సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ జరిపారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించాలని ప్రధాని నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# పన్నుల రూపంలో భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం

హైదరాబాద్: పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం ప్రతిపాదించిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. డీఎంకే ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు రాజకీయపరమైన పరిమితులు విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానతకు దారితీస్తుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని నిలువరించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. లోక్‌సభ సీట్లను పెంచకుండా రాష్ట్రాల్లో అంతర్గత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో 1976లో సీట్లను పెంచకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారని గుర్తు చేశారు. జనాభా ఆధారిత పునర్విభజన ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యం తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాదిని ఉత్తరాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించవద్దని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని అంగీకరించబోమని ఆయన తేల్చి చెప్పారు. తెలంగాణ వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని సాధించిందని, జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో వృద్ధిని నమోదు చేసిందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో సుపరిపాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లింపులు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. రూపాయి చెల్లిస్తే తెలంగాణకు 42 పైసలు, తమిళనాడుకు 26 పైసలు, కర్ణాటకకు 16 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆయన తెలిపారు. అదే బీహార్‌కు రూ.6.06, ఉత్తరప్రదేశ్‌కు రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర తిరిగి వస్తున్నాయని ఆయన వివరించారు.

## ఆ వార్తలు కేవలం ఊహాగానాలు.. లేఖ విడుదల చేసిన జనసేన

మొదటి పేజి తరువాయి

తాము సీఎం స్టాలిన్ నిర్వహించిన డీలిమిటేషన్ మీటింగ్‌కు హాజరైనట్లు వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని ఈ లేఖ ద్వారా స్పష్టం చేసింది. ఈ అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందిందని, కానీ తాము హాజరు కాలేమని సమాచారం అందించినట్లు పేర్కొంది. వేర్వేరు కూటములుగా ఉన్నందున సమావేశంలో పాల్గొనడం కుదరదని మర్యాదపూర్వకంగా తెలియజేయాలని తమ అధినేత పవన్ కల్యాణ్ సూచన మేరకు వారికి సమాచారం ఇచ్చినట్లు జనసేన పేర్కొంది. ఇక డీలిమిటేషన్ పై వారికి ఒక అభిప్రాయం ఉన్నట్లే, తమకు ఓ విధానం ఉందని, ఈ విషయాన్ని సరైన వేదికపై వెల్లడిస్తామని లేఖలో పేర్కొనడం జరిగింది. ఇదిలాఉంటే... కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ను తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 2026 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించడం లేదు. ఇదే విషయమై జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు స్టాలిన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజా ప్రతినిధుల మద్దతు కూడగడుతున్నారు. ఇందులో భాగంగానే చెన్నైలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి హాజరైన విషయం తెలిసిందే.

## ఇజ్రాయిల్ అంతర్గత నిఘా విభాగం అధిపతి రొనెన్బార్ పై వేటు

ఇజ్రాయెల్ : ఇజ్రాయిల్ అంతర్గత నిఘా విభాగం షిన్బెట్ అధిపతి రొనెన్ బార్ పై శుక్రవారం ప్రధాని నెతన్యాహు వేటు వేశారు. ఆయనపై తమకు విశ్వాసం సన్నగిల్లిందని పేర్కొన్నారు. నెతన్యాహు నిర్ణయాన్ని ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆయన వారసుడిని నియమించిన తర్వాత కాని, ఏప్రిల్ 10న గానీ అతను పదవి నుంచి వైదొలగుతారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనకు షిన్బెట్ అధిపతిపై నమ్మకం లేదని ఆదివారమే ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బార్ పదవీకాలం వాస్తవానికి వచ్చే సంవత్సరం ముగియనుంది. ఆయన 2021లో ఈ బాధ్యతలు చేపట్టారు. వీరిద్దరి మధ్య మొదటినుంచి సత్సంబంధాలు లేవు. ఇక ఇజ్రాయిల్ పై హమాస్ దాడి అనంతరం అవి తీవ్రంగా దెబ్బతిన్నాయి. మార్చి 4వ తేదీన హమాస్ దాడిపై షిన్బెట్ అంతర్గత నివేదిక విడుదలయ్యాక అవి పూర్తిగా పతనం అయ్యాయి. ఆ నివేదికలో ఏజెన్సీ వైఫల్యం స్పష్టంగా కనిపించిందని వెల్లడైంది. అదే సమయంలో ప్రభుత్వ విధానాలు కూడా హమాస్ సైనికపరంగా బలోపేతం కావడానికి ఉపయోగపడ్డాయని పేర్కొంది.

ప్రతిపక్షాల ఆందోళనలు..

బార్పై వేటు వేయడాన్ని ప్రతిపక్షాలు తప్పుపట్టాయి. నెతన్యాహు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారారని ఆరోపించాయి. జెరూసలెంలో ప్రధాని నివాసం, పార్లమెంట్ వద్ద భారీ స్థాయిలో ప్రతిపక్షాలు ఆందోళనలు నిర్వహిం చాయి. అదే సమయంలో మంత్రుల సమావేశం జరుగుతుండటం విశేషం.

వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఈ చర్యలు : బార్... ప్రభుత్వ నిర్ణయంపై బార్ స్పందిస్తూ 'నెతన్యాహు తనపై చర్యల వెనక ఉద్దేశాలను దాచిపెడుతూ.. ఆధారాలు లేని సాధారణ ఆరోపణలు చేశారు' అని పేర్కొన్నారు. అక్టోబర్ 7 దాడికి దారితీసిన పరిణామాలపై దర్యాప్తును అడ్డుకొని.. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆయన తనపై చర్యలు తీసుకొన్న ట్లు అభివర్ణించారు. అక్టోబర్ 7వ తేదీన హమాస్ జరిపిన పాశవిక దాడుల్లో నిఘా వైఫల్యానికి పూర్తి బాధ్యత తమదేనని ఇజ్రాయెల్ 2023లోనే షిన్బెట్ అంగీకరించింది. ఈ దాడుల్లో 1,300 మంది ఇజ్రాయెల్ వాసులు సహా విదే శీయులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాతే గాజాపై ఇజ్రా యెల్ భారీస్థాయిలో యుద్ధం ప్రకటించింది. హమాస్ మెరుపు దాడిపై ముం దస్తు హెచ్చరికలు జారీ చేయడంలో తాము విఫలమయ్యామని పేర్కొన్నారు.

## 'కీలక టెక్నాలజీ భాగస్వామిగా భారత్': రాజేశ్ నంబియార్

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా సాంకేతిక రంగంలో గణనీయంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఐటీ సంస్థల సమాఖ్య నాస్కామ్ ప్రెసిడెంట్ రాజేశ్ నంబియార్ తెలిపారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ టెక్నాలజీ వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత గల కీలక భాగస్వామిగా భారత్ ఉంటోందని ఆయన నాస్కామ్ గ్లోబల్ కాన్‌ఫ్లుయెన్స్ 2025లో పాల్గొన్న సందర్భంగా చెప్పారు. అసాధారణ ప్రతిభావంతుల లభ్యత భారత్‌కి సానుకూలాంశంగా ఉంటోందని నంబియార్ వివరించారు. గ్లోబల్ స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ మొదలైన విభాగాలు) మార్కెట్లో భారత్‌కి 28 శాతం, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌లో 23 శాతం వాటా ఉందని తెలిపారు. మరోవైపు, అందరికీ ఏఐ ప్రయోజనాలు లభించాలన్న లక్ష్య సాధన దిశగా కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని వాణిజ్య, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద చెప్పారు. పరిశ్రమ దిగ్గజాలు పరిశోధన, అభివృద్ధిపై (ఆర్అండ్‌డీ) మరింతగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

## అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థులకు విదేశాంగ శాఖ హెచ్చరిక!



ఢిల్లీ: అమెరికా ప్రభుత్వాధికారులు జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్‌డాక్టోరల్ విద్యార్థిని అదుపులోకి తీసుకోవడం, కొలంబియాకు చెందిన మరో విద్యార్థినిని అమెరికా నుంచి తనకు తానుగా వెళ్లిపోయేలా చేయడంతో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. అమెరికాలోని భారతీయ విద్యార్థులు అమెరికన్ చట్టాలను పాటించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ అంశంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. అమెరికా చర్యలకు గురైన ఇద్దరు భారతీయ విద్యార్థులు సాయం కోసం అమెరికాలోని భారత మిషన్లను సంప్రదించలేదని అన్నారు. వాషింగ్టన్ డీసీలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్‌డాక్టోరల్ విద్యార్థి బదర్ ఖాన్ సూరిని హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నాడనే అనే ఆరోపణలపై హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం సోమవారం రాత్రి అతన్ని అదుపులోకి తీసుకుంది. అలాగే కొలంబియా యూనివర్సిటీలో రంజని శ్రీనివాసన్ హింస, ఉగ్రవాదాన్ని సమర్థిస్తూ హమాస్‌కు మద్దతు ఇచ్చే కార్యకలాపాలలో పాల్గొన్నారనే ఆరోపణలతో ఆమె వీసా రద్దు చేశారు. ఆమె స్వయంగా కెనడాకు వెళ్లిపోయాలా చర్యలు తీసుకున్నారు. అంశంపై జైస్వాల్ మాట్లాడుతూ.. వీసా, ఇమ్మిగ్రేషన్ విధానంపై నిర్ణయాలు ఆయా దేశాల ప్రత్యేక హక్కు అని, సంబంధిత చట్టాలను పాటించాలని జైస్వాల్ అన్నారు. వీసా, ఇమ్మిగ్రేషన్ విధానం విషయానికి వస్తే, అది ఒక దేశపు సార్వభౌమ విధుల్లో ఉంటుందని, మా దేశానికి విదేశీ పౌరులు వచ్చినప్పుడు ఎలాగైతే భారత చట్టాలని గౌరవించాలని భావిస్తామో, అలాగే భారతీయ పౌరులు విదేశాలలో ఉన్నప్పుడు, వారు స్థానిక చట్టాలను కచ్చితంగా పాటించాలని మేం ఆశిస్తున్నాం అని అన్నారు. బదర్ ఖాన్ సూరిను అదుపులోకి తీసుకోవడంపై జైస్వాల్ స్పందిస్తూ.. అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు మీడియా నివేదికల ద్వారా మాకు తెలిసిందని, ఈ విషయమై అతను కానీ, అమెరికా ప్రభుత్వం కానీ భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించలేదని అన్నారు. అలాగే రంజని కేసు గురించి జైస్వాల్ మాట్లాడుతూ.. ఆమె సహాయం కోసం భారత రాయబార కార్యాలయాన్ని లేదా అమెరికాలోని ఏదైనా కాన్సులేట్‌ను సంప్రదించిన విషయం తమకు తెలియదని అన్నారు. మార్చి 5న విదేశాంగ శాఖ ఆమె వీసాను రద్దు చేసింది. మార్చి 11న రంజని కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌ను ఉపయోగించి అమెరికా విడిచి వెళ్లినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తెలిపింది.

# పొంచి ఉన్న ప్రమాదం





వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : వేలేరుపాడు మండలం మద్దిగట్ల, రుద్రమకోట గ్రామాల మధ్యన ఉన్న ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా దట్టమైన పొదలు మరియు రహదారి మీద ఇసుక ఎక్కువగా ఉండటం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి,ద్విచక్ర వాహనాలు జారీ పడి వాహన దారులు గాయల పాలవుతున్నారు, తుప్పలు రహదారికి ఆనుకుని ఉండటం మూలానా ఎదురుగా వేరొక వాహనం వస్తే తప్పుకోవడానికి వీలు లేకుండా ఉంటుంది, సంబంధిత అధికారులు త్వరగా స్పందించి ఈ సమస్యను తీర్చాలని ప్రయాణీకులు, ప్రజలు కోరుకుంటున్నారు

## జాతీయ ఫెన్సింగ్ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ ( జనం రిపోర్టర్ ) : జాతీయ ఫెన్సింగ్ క్రీడాకారులు కోలా సుహాస్, వేమిరెడ్డి ప్రత్యూష లను నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కార్యాలయంలో శనివారం ఉదయం పుష్పగుచ్ఛమిచ్చి దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గం నుండి జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారులు వెళ్లడం ఎంతో గర్వకారణమని అన్నారు. అంతేకాకుండా తన కుమారుడు కోలా సుహాస్ ఇటీవల పొన్నవరంలోని ఏకత్వ



పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో కాంస్య పథకం సాధించి ఒడిస్సా రాష్ట్రంలోని కటక్ నగరంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని వ్యక్తపరిచారు. అలాగే ఇప్పి విభాగంలో కాంశ్య పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైన ప్రత్యూషని కూడా అభినందించారు. పాఠశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే నియోజకవర్గంలో ఉత్తమ పాఠశాలగా కొనసాగుతుందని, అంతర్జాతీయ ప్రామాణాలతో కూడిన విద్యతో పాటు విద్యార్థుల మానసిక వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు క్రీడలు కూడా ఎంతో అవసరమని లక్షలాది రూపాయలతో తమ పాఠశాలలోనే రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించి నియోజకవర్గంలో అందరికీ ఆదర్శంగా నిలిచిన ఏకత్వా పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## భూగర్భ జలాలు పెరిగితేనే తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది: ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : అన్నదాతల్లో చైతన్యం కలిగించి ప్రతి పంచాయతీలో పదికి తగ్గకుండా రాష్ట్రంలో రెండు లక్షల నీటికుంటలు తవ్వాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, మునగచర్ల గ్రామంలో వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుంటలు (ఫారంపాండ్స్) తవ్వకాలకు కూటమి నేతలు, రైతులతో శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, గత చంద్రబాబు ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఫారంపాండ్స్ తవ్వకాల కోసం రైతులను ప్రోత్సహించిందనీ గుర్తు చేసుకున్నారు. తద్వారా కూలీలకు ఉన్న ఊళ్లోనే వంద రోజులు పని దినాలు కల్పించారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిర్లక్ష్యం చేశారనీ తెలిపారు. మళ్లీ సీఎం



చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకం నిధులతో నీటి కుంటల తవ్వకాలకు శ్రీకారం చుట్టారనీ వివరించారు. రైతు పొలాల్లో నీటి కుంటలు (ఫారంపాండ్స్) తవ్వకాలు చేయడం వల్ల భూగర్భ జలాలు పెంచడంతో పాటు భూమిలో తేమ శాతం, పశువులకు తాగునీరు, పంటలకు పురుగు మందులు పిచికారి నీరు అందుబాటులో ఉంటుందన్నారు. దీంతో రైతులను చైతన్యపరిచి రాష్ట్ర వ్యాప్తంగా ఓ ఉద్యమంలా ఈ కార్యక్రమం చేపట్టనున్నామని సౌమ్య చెప్పుకొచ్చారు.

## సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు తర్వాత ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది.

దీనిపై ఈ నెల 20న ఏపీ అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం చర్చించి అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు ఈ చర్చకు సమాధానం ఇచ్చారు. ఇందులో ఆయన ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం అనుకూలంగా ఉందని ప్రకటించడం నిజంగా హర్షణీయం.: ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను కూటమి ప్రభుత్వంలో ఎస్సి వర్గీకరణ జరగడంపై ఎమ్మార్పీస్ నేతలు శనివారం వారి కార్యాలయంలో సన్మానించడం జరిగినది. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ 30 ఏళ్ళ సుదీర్ఘ పోరాటం మన జాతికి దక్కిన ఫలం. ఈ ఉద్యమానికి అన్న మంద కృష్ణ మాదిగ ఆజ్యం పోస్తే ఆ పోరాటం సాకారం చేసింది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నియోజకవర్గంలో సూర్య చంద్రులు దేవినేని వెంకటరమణ , తంగిరాల ప్రభాకర రావు , వీరు ఒక బ్రాండ్ నాన్న చేసిన యెనలేని సేవలు మరువలేనివి.నాన్న చేసిన దానిలో ఒక్క శాతం పనిని నేను చేరుకున్నా జన్మ సార్థకంగా భావిస్తాను. ఈ రోజు ఈ స్థానంలో నిలబడడానికి నా వెంటే ఉండి సహకరించిన ప్రతి ఒక్కరికి నా పాదాభివందనం.జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టుబడి ఉందని తంగిరాల సౌమ్య గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ సమస్య ఎప్పటి నుంచో ఉందని, గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే తాము కేంద్రానికి ఈ మేరకు ప్రతిపాదన చేసి పంపామని సౌమ్య గుర్తుచేశారు. గతంలో మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి కూటమి ప్రభుత్వం దీనికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే గత ఎన్నికల్లోనూ జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తాము నిర్ణయం తీసుకుని వెళ్లామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకుంటున్నట్లు తంగిరాల సౌమ్య తెలిపారు.

## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత....

### పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం...

### -పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ, కె. నాగరాజు హెచ్ సి.444. గుండెపోటుతో మరణించగా ఆయన భార్య విజయ కుమారి కి భద్రత ఎక్స్గ్రేషియా 7,84,762/- రూపాయల చెక్ ను,శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్ , సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలు తొలగించకుండా కలెక్టర్, ఎమ్మెల్యేతో మాట్లాడతా....కొంకటి లక్ష్మీనారాయణ

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22. గోదావరిఖని పట్టణంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించకుండా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడుతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో... శనివారం ఎన్టిపిసి జ్యోతిభవన్ లో కలిసి రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాలు, దళిత వర్గాల పట్ల ప్రభుత్వ అధికారుల వ్యవహరిస్తున్న కుల వివక్ష కుట్రపూరిత విషయాలపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. 25 సంవత్సరాల క్రితం గోదావరిఖని కూరగాయల మార్కెట్ సమీపాన ఏర్పాటుచేసిన, తొలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాన్ని తొలగించిన మున్సిపల్ కమిషనర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ..



రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాల కూల్చివేతలు తొలగింపు విషయంలో జిల్లా కలెక్టర్ కొయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తో మాట్లాడి విగ్రహాలు తొలగించకుండా చూస్తానని, హామీ ఇచ్చారు. కమిషన్ సభ్యుని కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి, లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి....

### కన్విక్షన్ శాతం పెంచాలి.....

### -పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22. నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యా యం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా



మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్, బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలని తెలిపారు. కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి....

### జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ....



**రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22. అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. శనివారం పురోగతిలో**



**ఉన్నవివిధ అబివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ శివారులో పశువధ శాల భవన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి,, ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. అనంతరం 39 వ డివిజన్ ఖాజిపల్లి లో నిర్మాణం లో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. తరువాత 29వ డివిజన్ బాపూజీ నగర్ ప్రదాన రహదారి లో కొనసాగుతున్న నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీటి కొరత రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ ఇ షాభాజ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , కుమార స్వామి తదితరులు ఉన్నారు.**

## కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ బెజుగామ శ్రీధర మూర్తి కి డాక్టరేట్



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కిట్స్‌డబ్ల్యు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సి యస్ ఈ -నెట్‌వర్క్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్ గా పనిచేస్తున్న బెజుగామ శ్రీధర మూర్తి కి చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీ, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేయబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు.ఈరోజు శనివారం ఇక్కడ ఒక ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ, బి శ్రీధర మూర్తి ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్ అండ్ సెగ్మెంటేషన్‌తో ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణకు డీప్ లెర్నింగ్ మోడల్ అనే శీర్షికతో తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని అన్నారు. చెన్నైలోని భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సెల్వప్రియ యొక్క సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయ వంతంగా పూర్తి చేశారు.అతని పరిశోధనలు ఊపిరితిత్తుల కణితుల గుర్తింపు మరియు వర్గీకరణకు వర్తిస్తుంది. ఇది ఊపిరితిత్తుల క్యాన్సర్ గుర్తింపు యొక్క ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది.ఈ అద్భుతమైన పరిశోధన పని ప్రారంభ దశలలో ఊపిరితిత్తుల కణితులను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది.పరిశోధన ప్రయాణంలో, శ్రీధర మూర్తి ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికలలో 4 సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు,కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు బెజుగామ శ్రీధర మూర్తిని శుభాకాక్షలతోఅభినందించారుఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ - నెట్‌వర్క్ విభాగం అధిపతి, డాక్టర్ వి. శంకర్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు. కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల బెజుగామ శ్రీధర మూర్తి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

## బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిది దానికి బలికావద్దు

### ఆశ చూపి అధ:పాతాళానికి నెట్టేస్తుంది యువత జాగ్రత్త వహించాలి

### బెట్టింగ్ లకు పాల్పడినా.. ఇతరులను ప్రోత్సహించినా..

### చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాంజిల్లా ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. బెట్టింగ్ వలన కలిగే అనర్థాల గురించి జిల్లా ప్రజలకు, యువతకు అవగాహన కలిగించేందుకు జిల్లా ఎస్పీ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 22 నుండి ఐపీఎల్ మ్యాచ్లు మొదలవుతున్నాయన్నారు. వీటిని అదునుగా చేసుకొని కొందరు స్వార్ధపరులు, చెడు నడత కలిగిన వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ లకు తెరలేపే అవకాశం ఉందన్నారు. బెట్టింగ్ లకు బలి అవుతున్నవారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారన్నారు. సులభంగా అధిక నగదును అర్జించవచ్చునని యువతకు ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్కసారి బెట్టింగ్ లకు అలవాటు పడితే వాటి నుండి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్ లో ఒకసారి ఆదాయం వచ్చినా పలుమార్లు నష్ట పోవడం జరుగుతుందన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి, చేసిన అప్పులను తీర్చడానికి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారన్నారు. బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని, ఆశ చూపి అధ:పాతాళానికి నెట్టేస్తుందని యువత దానికి బలికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం మాత్రమే చూడాలని, బెట్టింగులు వైపు మొగ్గు చూపకూడదన్నారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై, తమ ఉజ్వల భవిషత్తు పై దృష్టి సారించాలన్నారు. తమ తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం ఉన్నతంగా జీవించాలన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతుంట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాలపడిన వారిపై, అనుమానితుల పై నిఘా ఉంచామన్నారు. జిల్లాలో ఎవరైనా బెట్టింగులను నిర్వహించినా, అమాయకులను, యువతను బెట్టింగ్ అను ఊబిలోకి లాగాలని ప్రయత్నించినా ఉపేక్షించబోమని, నిర్వాహకులను గుర్తించి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ లు జరుగుతున్నట్లు తెలిస్తే డయల్ 112/100 కు (లేదా) సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ఇఫ్తార్ దావత్ పనులను పర్యవేక్షించిన నాయకులు, అధికారులు...





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22.శనివారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గల ఈద్గా ప్రదేశాలను, అక్కడి పనులను రామగుండం కార్పొరేషన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆసిఫా ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మార్వో కుమారస్వామి, నగరపాలక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, రామగుండం ఆర్. ఐ ఆలీ దగ్గరుండి రేపు జరగబోయే ఇఫ్తార్ విందు పనులను పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు గఫూర్, ఆబిద్ ,ఫజల్ ,శివ, అజారుద్దీన్ పాషా ,రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ నంది వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సూరంపాలెంలో ఫారం పాండ్స్ పనులకు భూమి పూజ



రాజవొమ్మంగి, మార్చి 22 జనం రిపోర్టర్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫారం పాండ్ పథకంలో భాగంగా శనివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని సూరంపాలెం గ్రామంలో ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు,ఎపిఎం రెడ్డి బాబు,మండల,స్థానిక



ప్రజాప్రతినిధులు ఎంపిపి గోము వెంకటలక్ష్మి,జెడ్పీటీసీ వడుగుల జ్యోతి సర్పంచ్ రమణి,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,ఎంపిటిసిలు,వార్డు మెంబెర్స్,ఉపాధి హామీ కూలీలు తదితరులు ఆధ్వర్యంలో ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ పనుల్లో భాగంగా ఫారం పాండ్స్ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణి మాట్లాడుతూ ఫారం పాండ్ పథకం ద్వారా మండలంలోని రైతులందరూ లబ్ది పొందాలని, ప్రతి ఒక్క రైతు ఫారం పాండ్ గురించి తెలుసుకోవాలని పేర్కొన్నారు ఈ పథకం ద్వారా కలిగే ఉపయోగాలను,ప్రయోజనాలను రైతులకు,ఉపాధి హామీ కూలీలకు వివరించారు ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు,ఉపాధి హామీ పథకం కూలీలు,ఉపాధి హామీ పథకం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## ఇదేనా ప్రజాస్వామ్యం రేవంత్ రెడ్డి....?

## అక్రమ అరెస్టులతో నియంత పాలన కొనసాగించ లేరు....

### అరెస్టు చేసిన నాయకులను బేషరత్ గా విడుదల చేయాలి....

### ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు కె.విశ్వనాథ్, ఆరెల్లి కృష్ణ డిమాండ్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22. గోదావరిఖని తిలక్ నగర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. విశ్వనాథ్, ఆరెల్లి కృష్ణ హాజరై మాట్లాడుతూ..శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రజా సంఘాల, వామపక్ష పార్టీల నేతలను బోధన్ పోలీసులు అరెస్టు చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే అరెస్టులు చేయడం సిగ్గుచేటు,గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ పాలన కొనసాగుతుంది. బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏడు వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యత చెందిందని, ప్రభుత్వ పాలన తీరుపై మండిపడ్డారు. ఏడవ వాగ్దానం ప్రజాస్వామ్యం అని, గావ్ కేకలు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు ముందస్తు అరెస్టులు దేనికో నిదర్శనం చెప్పాలని వారు ప్రశ్నించారు.ఇచ్చిన వాగ్దానం అడుగుతే ఆగస్టులు చేయటం రాష్ట్రంలో నియంత పాలనగా కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి అప్రజాస్వామికి చర్యలను తీవ్రంగా ఖండించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.అరెస్టు చేసిన ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వరదయ్య, ఇతర ప్రజా సంఘాల,పార్టీ నాయకులను తక్షణమే విడుదల చేయాల డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కందగట్ల సురేందర్, నాయకులు కె. భాస్కర్ రెడ్డి, కేతి లింగయ్య, ఆల్ పాస్, వి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25వ తేదీ వరకు ఐదవ తరగతి గురుకుల పాఠశాల అడ్మిషన్స్



రాజవొమ్మంగి,మార్చి 22 జనం రిపోర్టర్: 2025-2026 విద్యా సంవత్సరం పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక గిరిజన సంక్షేమ బాలికలు గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్లు జరుగుచున్నవని రాజవొమ్మంగి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు నాల్గో తరగతి చదువు పూర్తి చేసుకుని ఐదవ తరగతి ప్రవేశం కొరకు అడ్మిషన్లు చివరి తేదీ ఈ నెల 25 వ తేదీ అని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు అడ్మిషన్లు కొరకు విద్యార్థి ఆధార్ కార్డు,తల్లిదండ్రులు ఆధార్ కార్డులు,కుల ధ్రువీకరణ పత్రం,విద్యార్థి ఫోటో,విద్యార్థి సంతకం,ఫోన్ నెంబరు,చదువుతున్న స్కూల్,తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం వివరాలు నమోదు చేసి అడ్మిషన్లు కొరకు దరఖాస్తులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు మరిన్ని వివరాల కొరకు 7569151742 నెంబర్ను సంప్రదించగలరని తెలిపారు

## ఘనంగా టెస్ట్ యువర్ చైల్డ్ కార్యక్రమం



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : స్థానిక భాష్యం పాఠశాలలో శనివారం నాడు టెస్ట్ యువర్ చైల్డ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలు విద్యా సంవత్సరం మొత్తంలో నేర్చుకున్న పాఠ్యాంశాలను సంవత్సరాంతంలో తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శించడం జరుగుతుంది.ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతవరకు పిల్లలు నేర్చుకున్నారు అని వాళ్ళ జ్ఞానాన్ని పరీక్షించారు.ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగి ,చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకుంటారు .ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా హాజరైన జోనల్ అధికారి హృదయ రాజు మాట్లాడుతూ ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందని, కొత్త విషయాలు నేర్చుకుంటారని ,చురుకుగా ఉంటారని తల్లిదండ్రులు కూడా పిల్లల్ని ఈ విధంగా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఛాంప్స్ హెచ్ఎం ఇందిర మరియు ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## ప్రతి ఒక్కరూ ఎలక్షన్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలి....

### ఒక మంచి నాయకుడు మీ యువతలో నుండే ఎదగాలి....

### యువత ఈ దేశానికి ఇరుసులా పని చెయ్యాలి....

### సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గూడూరి శ్రీనివాస్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22. పెద్దపల్లి నోడల్ జిల్లా కి సంభందించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2025 మెగా ఈవెంట్ రెండో రోజు కూడా విజయవంతంగా పూర్తైంది రెండో రోజు కార్యక్రమానికి మంచిర్యాల ఆర్ డి ఓ, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గూడూరి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని, యువతను ఉద్దేశించి స్ఫూర్తివంతంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా శ్రీనివాస



రావు మాట్లాడుతూ.. భారతదేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో మార్పు తెగలిగే శక్తి యువతలో దాగి ఉందని అన్నారు. కాబట్టి ప్రపంచంలో అత్యధిక యువతను కలిగి ఉన్న భారత దేశంలో ఈ దేశ భవిష్యత్ ను నిర్ధారించే శక్తి యుక్తులను వెలికి తీయడంలో భాగంగా, యువతలో నాయకత్వాన్ని పెంపొందించుకుని క్రమంలో భాగంగా, యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం, యువతకు కోసం కేంద్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ డిజైన్ చేసిన అత్యుత్తమ కార్యక్రమం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుకున్న యువతకు దేశ కాల మాన పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకుంటారనేది నా అభిప్రాయం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలన్నారు.ఒక మంచి నాయకుడు మీ యువతలో నుండే ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాన్ని నడిపించే ప్రతిభగల నాయకుడు వ్యవస్థ కి ఇరుసు లాంటి వారు, కాబట్టి యువత ఈ దేశానికి ఇరుసులా పని చెయ్యాలి.గోదావరిఖని ప్రాంతంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొంటూ,విద్యార్థులందరూ ఒక నిర్ధారిత దీర్ఘ కాలిక లక్ష్యం పెట్టుకొని లక్ష్యాన్ని చేరుకోవడం కోసం 18 గంటలపాటు సాధన చెయ్యాలని సూచించారు. కష్ట పడకుండా ఆయాచితంగా రావాలని కోరుకోరాదన్నారు. లక్ష సాధనలో గురువుల మార్గ దర్శనం ఎంతో అదనపు ప్రయోజనం చేస్తుందన్నారు. ఈ క్రమంలో భాగంగా తన మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకునే రోజుల్లో తన కెమిస్ట్రీ లెక్చరర్ నరసింగ రావు చేసిన దోహదం గురించి ప్రస్తావించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా జై కిషన్ ఓజా మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా, మంచిర్యాల జిల్లా యువకులు ఉత్సాహంగా యువ పార్లమెంట్ కార్యక్రమమంలో పల్గొంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ పేవింగ్ థీ వే ఫర్ వికసిత్ భారత్ గురించి మీ అభిప్రాయాలను వ్యక్తం పరచాలని కోరారు. పోటీలో ఉండడం ముఖ్యమని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. యువ పార్లమెంట్ నోడల్ అధికారి ఏ. సాంబశివ రావు మాట్లాడుతూ... విద్యార్థులకు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ యొక్క ఉద్దేశ్యాన్ని, ఆశయాన్ని వివరించారు. పోటీలో ఉన్నవారు మాట్లాడేటప్పుడు పాటించవలసిన నిబంధనలు, ప్రమణాల గురించి వివరంగా చెప్పారు. పెద్దపల్లి ఐడి కాలేజీ నుండి ప్రిన్సిపల్ డా. లక్ష్మీ నరసయ్య, సీనియర్ అధ్యాపకులు డా అనంతుల సతీష్ కుమార్ ప్రత్యేక పరిశీలకులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి స్టాఫ్ సెక్రటరీ డా సుబ్బారావు వ్యాఖ్యాత వ్యవహరించారు. ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్లు డాక్టర్. ఏం. నరేష్, డాక్టర్ . డి కిరణ్మయి, ఎన్. సీ.సీ ఆఫీసర్ లెఫ్టినెంట్ బి తిరుపతి, డాక్టర్. శారద, డాక్టర్. శంకరయ్య,డాక్టర్. అజయ్ కుమార్, శ్రీమతి శ్రీదేవి, డాక్టర్. స్రవంతి, సమత,డాక్టర్. రామకృష్ణ, డాక్టర్. సురేష్, డాక్టర్ రవీందర్, కిరణ్ కుమార్ తో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు, ఎన్. సీ. సీ కాడేట్స్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఏఐవైఎఫ్ నాయకుల అరెస్టు



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు పట్టణంలో ఏఐ ఎఫ్ నాయకులను పోలీసులు శనివారం ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. ఏఐవైఎఫ్ చలో అసెంబ్లీకి పిలుపు ఇవ్వకపోయినా యూనుస్ రవి లను అరెస్టు చేయడం పట్ల ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అరెస్టులతో అణిచివేయడం సరికాదని హితవు పలికారు. ఆందోళన కార్యక్రమాలు చేయకుండా తమ నాయకులను ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి జే నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వానికి హితవు పలికారు.

## నివాసాల మధ్యలో మద్యం షాపు ఏర్పాటు చేయడం తగదు.



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకి ఇబ్బంది కలిగిస్తూ మధ్యం షాప్స్ ఏర్పాటు చేస్తే అడ్డుకుంటాం.. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు శనివారం రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పలు విద్యాసంస్థలు ముందు 100 మీటర్ల నిబంధనను అతిక్రమించి నూతనంగా ఏర్పాటు చేస్తున్నా మద్యంషాపును, మరియు పేటేరులో ప్రజల నివాసాల మధ్య మద్యంషాపును ఆపివేయాలిని సిపిఎం,ప్రజ సంఘాలుగా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేసి సీఐ.దివాకర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి రేపల్లె పట్టణములో ప్రభుత్వ జూనియర్ కాలేజి,పాలిటెక్నిక్ కాలేజి,ప్రభుత్వ హై స్కూలుల ముఖ ద్వారానికి షుమారు 70 మీటర్లు వ్యవధి మాత్రమే ఉన్న ఎదురుగా షాపింగ్ కాంప్లెక్స్ లో మధ్యంషాపు ఏర్పాటు చేయడానికిసిద్ధమవుతున్నారు,నిబంధనల ప్రకారము విద్యాసంస్థలకు 100మీటర్ల వ్యవధిపైనే మధ్యం షాపును ఏర్పాటు చేయాలిని,మరియు పేటేరు గ్రామములో ప్రజల నివాసాల మధ్య మధ్యంషాపు ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో అనేక మంది మహిళలు,విద్యార్థులు వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన విషయము కూడా పలు పత్రికల్లో మరియు ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వారికి వినతిపత్రము అందించటం కోడా జరిగింది,నివాసాల మధ్య ప్రజల జీవన పరిస్థితులకు ఆటంకం ఏర్పడకుండా పేటేరులో షాపును మరొకచోటకు తరలించాలి.కల్లుగీత కార్మికుల పేరుతో కేటాయించిన షాపులను విద్యాసంస్థల దగ్గర,ప్రజలనివాసాల మధ్య మహిళలకు,ప్రజలకు,విద్యార్థులకు ఆటంకం వరుస్తూ నిబంధనలకు విరుద్ధంగానూ మధ్యం షాపులను ఏర్పాటు చేయరాదని డిమాండ్ చేస్తున్నాము.ఒకపక్క జిల్లాలో పోలీసు వారు ఇతర అధికార యంత్రాంగం విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ మద్యం,గంజాయి,డ్రగ్స్ ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని పెద్ద ఎత్తున చైతన్య పరుస్తూ,మరోపక్క రేపల్లె మున్సిపల్ పట్టణంలో పలు ప్రభుత్వ కాలేజీలకు ముఖద్వారం ఎదురు మద్యంషాపును ఏర్పాటు చేయడమంటే జిల్లా అధికార యంత్రాంగం చెబుతున్న దానికి చేస్తున్న దానికి పొంతనలేదని విమర్శించారు, విద్యాసంస్థల దగ్గర మద్యంషాపును ఏర్పాటు చేస్తే విశాలంగా ప్రజాసంఘాల మద్దతు కూడగట్టి అడ్డుకుంటామని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఎం,విద్యార్థి,సామాజిక,నాయకులు కే.రమేష్, వై.కిషోర్,కే.ఆశీర్వాదం,డి.అగస్టీన్, వై.నవీన్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాల ఆది రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు



పొదిలి(జనం రిపోర్టర్) :కనిగిరి వాస్తవ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు సమాజ సేవకులు శ్రీ రాజాల ఆది రెడ్డి గారి 59వ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చి 22 శనివారం నాడు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమం మరియు పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ వద్ద పేదలకు భోజనం పంపిణీ చేయడం జరిగింది. అలాగే, కేక్ కట్ చేసి, అన్నదానం ద్వారా నిరుపేదలకు సేవలందించారు.శ్రీ రాజాల ఆది రెడ్డి సేవాభావంశ్రీ విష్ణు సాయి మిల్క్ డైరీ ఫాం వ్యవస్థాపకుడిగా 2003 నుండి వేలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ, కనిగిరి నియోజకవర్గంలో తనదైన ముద్రవేశారు. వైఎస్సార్సీపీ ఆవిర్భావం నుండి పార్టీకి వెన్నుముకగా నిలిచి అనేక నిరుపేదలకు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు, రాధా ,బ్రహ్మారెడ్డి, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొని, శ్రీ రాజాల ఆది రెడ్డి గారి సేవాభావాన్ని కొనియాడారు."ఇలాంటి మరిన్ని పుట్టినరోజులను ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాం" అంటూ భోజనం అందుకున్న నిరుపేదలు తమ కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు విశేష స్పందనఈ కార్యక్రమం దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత చేకూర్చింది. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## మండల విద్యాశాఖ అధికారుల వసూళ్ల పర్వం, వసూళ్లలో పోటీపడుతున్న అధికారులు



గుంటూరు(జనం రిపోర్టర్) : ఆ అధికారులు ప్రైవేటు స్కూల్స్ ను విజిట్ చేయడానికి బయలుదేరే ముందే ఆ స్కూల్స్ యాజమాన్యం కు ముందుగా ఫోన్ వెళుతుంది. ఆ స్కూల్ ను విజిట్ చేసి అక్కడ కొన్ని రిమార్కులను తన డైరీలో ఎంటర్ చేసుకొని ఆఫీసుకు వచ్చి ఆ స్కూల్స్ యాజమాన్యం కు కాల్ చేసి వారి రిమార్కులను వారికి వినిపించి డబ్బులను వసూలు చేయటం వారికి అలవాటుగా మారింది. అంతేగాని ఆ స్కూల్లో ఉన్న లోటు పాటులను సరి చేయరు. ఆ స్కూల్లో చదివే విద్యార్థులకు వారికి ఏ ఇబ్బందులు ఉన్నా కూడా వారికి అనవసరమే వారికి కావలసింది ముందుగా డబ్బు. ఈ విధంగా డబ్బులు వసూలు చేస్తున్న ఆ అధికారులు ఇరువురు జిల్లాలోనే వారి పేర్లు ముఖ్యంగా వినిపిస్తుంది. అతనకు తగ్గట్టు గానే అయన క్రింద స్థాయి అధికారి 2 అనగా ఆయన తరువాత స్థాయి అధికారి మహిళా అధికారి అయినా సరే నాకేంటి నా పని నాది అన్నట్టుగా ఆమె కూడా అంతే వేగంతో ముందుకు వెళుతుంది.పూర్తి గా ఇద్దరు అంతే వేగం తో అవినీతి లో పోటీ పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు.ఇలాంటి అధికారులు ఉన్నంతవరకు పాఠశాలల్లో విద్యార్థులు అవస్థలు పడవలసి వస్తుంది. కావున పై అధికారులు ఇలాంటి వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో ఇటీవల కాలంలో ఒక మండల విద్యా శాఖ అధికారి లంచాలు వసూలు చేస్తుండటంతో ఏసీబీ కేసు జరిగిన కూడా ఇంకా పద్ధతి మార్చుకోకుండా కొంతమంది అధికారులు లంచాల మత్తులో నిద్రిస్తున్నారు. ఇలాంటి అధికారులు తన తీరు మార్చుకోకపోతే వారిపైన విద్యాశాఖ మంత్రికి కంప్లైంట్ తెలియజేస్తాము అని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఇలాంటి క్రింది స్థాయి అధికారులు చేసే తప్పిదముల వలన ఆ జిల్లా స్థాయి అధికారులకు చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి పై స్థాయి అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండటం వలన ఇలాంటి చట్ట వ్యతిరేకమైన చర్యలను అరికట్టవచ్చు.

## ప్రభుత్వ భూములను పరిశీలించడానికి వచ్చిన అంతర్జాతీయ మానవ హక్కుల చేర్మెన్ రాంబాబు మరియు హై కోర్ట్ న్యాయవాది అనిల్ కుమార్



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామం గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ లోని 65 వ డివిజన్ లోని కబ్జాకు గురి ఐనా ప్రభుత్వ భూములు కాపాడాలని గత 5 సంవత్సరల కాలం నుండి గ్రామ ప్రజలు పోరాటం చేస్తున్నారు సంబంధిత అధికారులకు పలు మార్లు పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడం తో గ్రామ ప్రజలు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినారు అందుకు గాను అంతర్జాతీయ మానవ హక్కుల సంఘ అధ్యక్షులు రాంబాబు మరియు వారి బృందం మరియు హై కోర్ట్ న్యాయవాది అనిల్ వారి బృందం తో కలిసి కబ్జా కు గురి ఐనా ప్రభుత్వ భూములను పర్యవేక్షించారు ఇందులో భాగంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ప్రభుత్వ భూములకు సంబందించిన అన్ని పత్రాలను రాంబాబుకు అందజేశారు హై కోర్ట్ న్యాయవాది సంబంధిత పత్రాలను పరిశీలించి తప్పు చేసిన వారు ఎంతటి వారు ఐనా ఉపేక్షించేది లేదు తప్పు చేసిన అధికారులు ఎవరు ఐనా న్యాయస్థానం ముందు నిలబెడతాను అని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు గ్రామ ప్రజలు ముక్తా కంఠంతో తప్పు చేసిన వారిని వదిలిపెట్టొద్దు తగిన శిక్ష పడాలని మానవ హక్కుల సంఘానికి పిర్యాదులో పేర్కొన్నారు



## సింగరేణిలో విద్యా వైద్యం పూర్తి స్థాయిలో మెరుగుపరచండి....

### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి...





రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 22.శనివారం జీడికే-1,3,సి ఎచ్ పి-1 లలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కార్మికులతో మాట్లాడుతూ... కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యజమాన్యం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం సింగరేణి స్కూల్స్ ను ఆధునికరిస్తామని సీబీఎస్ సిలబస్ ప్రవేశపెడతామని చెప్పి ఇప్పటివరకు ప్రవేశపెట్టకుండా కాలయాపన చేస్తున్నారని, యువ కార్మికులు వారి పిల్లల చదువుల కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, 2025 సంవత్సరంలో కచ్చితంగా స్కూల్ లన్ని ఆధునికరించి, సీబీఎస్ఈ సిలబస్ తో ప్రారంభించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సింగరేణి హాస్పిటల్ ను ఆధునికరిస్తామని చెప్పి యజమాన్యం ప్రకటనలకే పరిమితమవుతూ కాలయాపన చేస్తున్నారని, కార్మికులు వారి ఇంటికి కుటుంబ సభ్యులు రిఫెరల్ పై కార్పొరేట్ హాస్పిటల్కు వెళితే అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక సందర్భాలలో ఫోన్లు చేసి ఇబ్బంది పడుతున్న పరిస్థితి మాకు తెలుసు అని, తీరా ట్రీట్మెంట్ జరిగి ఇంటికి వచ్చి డ్యూటీ చేస్తున్న సమయంలో జీతాలలో కోత విధిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో కంపెనీ ఉత్పత్తిలో లాభాలలో భాగస్వామ్యం ఉన్న కార్మిక కుటుంబ సభ్యుల విద్యా వైద్యం పట్ల యజమాన్యం నిర్లక్ష్య వైఖరి పూర్తిస్థాయిలో కనబడుతుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఎంతటి ఖర్చుకైనా వెనుకాడేది లేదని చెప్తున్నా యజమాన్యం పై విషయాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఉపాధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, దాసరి సురేష్, తుమ్మల కృష్ణారెడ్డి, రమేష్, జలగం సత్యనారాయణ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 24 న మున్సిపల్ కార్యాలయం వద్ద స్థానిక సంస్థలపై ధర్నా



రేపల్లె, (జనం రిపోర్టర్) :రేపల్లె పట్టణంలో స్థానిక సమస్యలు పరిష్కారం కోరుతూ మార్చి 24 రేపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాకి ప్రజలు అర్జీలతో పాల్గొనాలి...సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ పిలుపునిచ్చారుజగనన్న కాలనీలో నివాస సదుపాయాలు కల్పించాలి.. ఆగిపోయానా1344 టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్ళు పూర్తిచేసి ఇవ్వాలి,ఆస్తిపన్ను ఆధారిత పెరిగిన ఇంటి పన్నులు రద్దుచేయాలి... దోమలు నియంత్రణ చేయాలి...డ్వాక్రా మహిళల సమస్యలు పరిష్కరించాలి..ప్రభుత్వ హామీలో భాగంగా అర్హులైన అందరికీ 2 సెంట్ల ఇళ్లస్థలం ఇవ్వాలిలి...పట్టణంలో పలు వార్డుల్లో సిపిఎం ప్రజా చైతన్యయాత్రలో సమస్యలు తెలుసుకుంటున్న సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో దానికి తగిన విధంగా ప్రభుత్వం పట్టణ అభివృద్ధి చేపట్టకపోవడంతో వివిధ సమస్యలు పెరుగుతున్నవి.మురుగును బయటకు తరలించే సమగ్రమైన డ్రైనేజి వ్యవస్థని అభివృద్ధి చేయకపోవడం వల్ల దోమలు పెద్ద ఎత్తున పెరిగినవి.ప్రతి ఇంటికి మంచినీళ్ళు అందించే దాంట్లో లోపాలు ఉన్నవి.ఆస్తివిలువ ఆధారిత ఇంటిపన్నుల వల్ల పట్టణంలో నివాసం ఉంటున్న అందరి పన్నులు పెరిగినవి, రేపల్లె పట్టణంలో కొత్తగా ఏర్పడిన జనన్న కాలనీలో సుమారు 1000 కుటుంబాలు నివాసం ఉంటున్నప్పటికీ రోడ్లు, మంచినీళ్ళు,వీధిదీపాలు,డ్రైనేజి లాంటి కనీస సదుపాయాలు కల్పించలేదు.గతం ప్రభుత్వంకంటే ముందు 7సంవత్సరాల క్రితం 12.78 సెంట్లలో 1344 మందికి టిడ్కో ఇళ్ళు అపార్ట్మెంట్లు కట్టిస్తామని పేదల దగ్గర డబ్బులు వసూలు చేశారు.టిడ్కో లబ్దిదారులు పేరుతో గత ప్రభుత్వం బ్యాంకుల దగ్గర లక్షలాది రూపాయలు లోన్లు అప్పు చేశాయి.కానీ నేటికీ టిడ్కో ఇళ్ళు పూర్తికాలేదు.టీడ్కో లబ్దిదారుల ఈ ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించాల్సిన అప్పులు చెల్లించి,పూర్తిచేసి ఇస్తుందని ఆశతో చూస్తున్నారు.అదేవిదంగా పేద మహిళలను, నిరక్షరాస్యులను ఆసరాగా చేసుకుని మెప్మా అధికారులు లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడటంతో డ్వాక్రా మహిళల సమస్యలు పెరిగినవి.ఓల్డెన్ రోడ్డు అభివృద్ధి బాధితులకు టిడిఆర్ బాండ్ల రూపంలో ఉన్న నష్టపరిహారం అందక నేటికి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారు.పట్టణ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో గత ప్రభుత్వంలో ఇళ్ళస్థలాలు ఇచ్చినప్పటికీ రోజువారి పనులు చేసుకునే అనేక మంది పేదలు పట్టణానికి పెద్ద ఎత్తున గత 30ఏళ్ళలో వలసలు రావటం ద్వారా ఇళ్ళ స్థలాల సమస్య పెరిగింది.కూటమి ప్రభుత్వ హామీలో భాగంగా రెండు సెంట్లు ఇళ్ళ స్థలం వస్తుందని అనేక మంది అర్హులైన లబ్దిదారులు ఎదురుచూస్తున్నారు.పై సమస్యలతో పాటు సిపిఎం ప్రజా చైతన్యయాత్రలా దృష్టికి వచ్చిన పట్టణంలో స్థానిక సమస్యలు పరిష్కారం కోసం మార్చి 24వ తేది మున్సిపల్ ఆఫీస్ వద్ద ఆందోళన కార్యక్రమానికి అర్జీలతో రావాలి.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కే.రమేష్,డి. అగస్టీన్,యు.రామకృష్ణ,కె.ఆశీర్వాదం,కేవీ. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి షష్టమ ఆరాధన మహోత్సవం

పెదకాకాని(జనం రిపోర్టర్) : మరియు నాదస్వర కచేరి ఈ కార్యక్రమం పెదకాకాని శ్రీశ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది కనుక 24. 3.2025 సోమవారం సాయంత్రం5. గంటల 30 నిమిషములకు గొప్ప నాదస్వర కచేరి అంగరంగ వైభవంగా మొదలవుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొన్నూరు నియోజకవర్గం శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మరియు శ్రీ గంగ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి జి.వి.డి.ఎస్. లీలా కుమార్ పాల్గొంటారు కావున వివిధ ప్రాంతాల నుండి నాయి బ్రాహ్మణ సోదరులు నాయి బ్రాహ్మణ సంఘీయులు అందరూ రావలసిందిగా కోరుచున్నాము

## నాగిరెడ్డిపల్లి లో పొలంలో కరెంటు షాక్ తో మృతి చెందిన ఎద్దు

### మృతి చెందిన ఎద్దును చూసి కన్నీళ్లు కారుస్తున్న కామారెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) : నవాబుపేట్ మండల పరిధిలోని శుక్రవారం రాత్రి భారీగా వర్షాలు పడి టుమారో గాలులు వీస్తూ నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు కమాల్ రెడ్డి పొలంలో భారీగా వర్షం పడటం వల్ల పొలంలో ట్రాన్స్ఫార్మర్ నిర్మించారు. శుక్రవారం రాత్రి భారీగా వర్షం పడటం వల్ల అక్కడ రైతు కమల్ రెడ్డి పొలంలో రెండు ఎడ్లను కుటుంబంలో ఉండగా భారీ వర్షం పడటం వల్ల విద్యుత్11 కె.వి వైలు స్తంభానికి హాని స్తంభం నుండి భూమికి కరెంటు షాక్ కావడంతో కమల్ రెడ్డి అనే రైతు రెండు ఎద్దులను పొలం దగ్గర చెట్టు కింద కట్టి వేయడంతో కరెంటు పాసై ఒక ఎద్దు మృతిచెందగా మరొక ఎత్తు ప్రాణాసాయంతో స్థితిలో ఒట్టు ముట్టు లాడుతుంది. రైతు కమాల్ రెడ్డి ఉదయం ఎనిమిది గంటలకు పొలం దగ్గరికి వెళ్లేసరికి ఎద్దు మృతి చెంది ఉన్నది. ఆయన అక్కడికి వెళ్ళగా ఆయన కూడా కరెంటు షాక్ తాగుతుండగా అక్కడ నుండి పారిపోయాడు అప్పటికి ఎద్దు మృతి చెందింది. వెంటనే రైతు కమాల్ రెడ్డి నవపేట్ మండల విద్యుత్ అధికారి ఇవ్వగా వారి సిబ్బంది వచ్చి కరెంటును పూర్తిగా నిర్మించారు. కమల్ రెడ్డి రెండు ఎడ్లను లక్ష యాభై వేల రూపాయలు ధరకు కొన్నాడు ఎద్దు మరణించింది మాకు ప్రభుత్వం సహసాగరాలు అందించాలని రైతు కమల్ రెడ్డి అధికారులను కోరినారు. ఈ ఎద్దు చనిపోయిన విషయం తెలియగానే వివిధ గ్రామాల రైతులు నవాబుపేట మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోర్ సింగ్ వెళ్లి మృతి చెందిన విద్యుత్ విమర్శించారు. రైతుతో మాట్లాడి నీకు ప్రభుత్వం చే సార్ సాగరాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అందుకు దీనిని దృష్టిలో ఉంచుకొని వివిధ గ్రామాల రైతులు పొలాలలో ట్రాన్సారం వేసినప్పుడు దాని చుట్టూ జాలి నిర్మించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గోపి సింగ్ తెలిపారు. అక్కడికి విద్యుత్ అధికారులు హాజరయ్యి ప్రభుత్వం రహసాకరాలు ఉండేవిధంగా సాయం చేస్తామని వాళ్ళు హామీ ఇచ్చినారు.

## వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ వనపర్తిలో మాలల ఐక్యవేదిక నిరసన



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :రాజ్యాంగ విరుద్ధమైన వర్గీకరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని వనపర్తి జిల్లా మాలుల ఐక్యవేదిక అధ్యక్షులు మాదారి భోజరాజు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాలల ఐక్యవేదిక నాయకుల తో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు.అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మాలలపట్ల ప్రభుత్వాలు వివక్షతను మాలలకు వర్గీకరణ ద్వారా తీవ్ర అన్యాయం జరిగింది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించడం జరిగింది దీనికి నిరసనగా వనపర్తి జిల్లాల్లోనే అంబేద్కర్ చౌరస్తాలో వ్యతిరేకత తెలియజేయడం జరిగింది జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు శార గుండ్ల కురుమూర్తి, మాదారి రఘురాం, కర్ణాకర్, మల్లిపెద్ది వెంకటేష్,శార గుండ్ల కురుమూర్తి,బండారు రాజ్ కుమార్, మాదారి బాలస్వామి తదితరులు నటిస్తున్నారు.

## ఫారం ఫండ్ పనులను ప్రారంభించిన ఎంపీడీవో గంగావతి



నార్పల(జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో గల తుంపెర గ్రామంలో బ యపరెడ్డికి చెందిన పొలంలో ఫారం ఫండ్ పనులను ఎంపీడీవో గంగావతి భూమి పూజ చేసి, టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పని కూలీలు ఎంపీడీవో మరియు ఏపీవో లను పది వారాల నుంచి పెండింగ్ లో ఉన్న వేతనాల గురించి అడగగా, వారు సానుకూలంగా స్పందించి రెండు లేదా మూడు రోజులలో పెండింగ్ లో ఉన్న బకాయిలు మీ ఖాతాలలోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఎర్రమ్మ, ఈ ఓ ఆర్ డి శైలజా రాణి, సాంకేతిక సలహాదారుడు చంద్రాయుడు, క్షేత్ర సహాయకుడు మంజుల మల్లికార్జున, మంజుల రాజు, ఉపాధి హామీ పని కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఈసి పోస్టర్లు / ఫోమ్ బోర్డ్స్ పోస్టర్ల ఆవిష్కరణ




సింగనమల (జనం రిపోర్టర్) :జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం (దిశ)వారి ఆదేశాల మేరకు ఐ.సి.టి.సి వారు మరియు లింక్ వర్కర్ స్కీమ్ వారు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో శింగనమల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో ఐఈసి పోస్టర్లు మరియు ఫోమ్ బోర్డ్స్ విడుదల చేశారు. ఇందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ డా.చంద్రకళ మరియు డా.ప్రవీణ్ మాట్లాడుతూ ఎచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ హెచ్. ఐ. వి. ఎలా వస్తుంది, ఎలా రాదు, వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. అలాగే ఐ.సి.టి.సి కౌన్సిలర్ వేంకటపతి మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అలాగే హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారిని వివక్షత కి గురిచేయకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డా.ఆంజనేయులు, డా.శ్రీరంగ నాయకులు, డా.పుష్పలత, హెడ్ నర్స్ వరలక్ష్మీ, స్టాఫ్ నర్స్ వహీదా బీ, పార్వతీ, జోష్నా, ల్యాబ్ టెక్నీషియన్ గీతాదేవి మరియు సురేష్, ఐ.సి.టి.సి కౌన్సిలర్ వేంకటపతి, టీబీ సూపర్వైజర్ ఉమాదేవి, డీ ఆర్ పి రమేష్ యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రమాదం అంచున వాటర్ ట్యాంక్



అశ్వారావుపేట, మార్చి 22 (జనం ): అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట ప్రాథమికొన్నత పాఠశాలలో ఉన్నా వాటర్ ట్యాంక్ ప్రమాదం అంచుకు చేరింది.ట్యాంక్ మెట్లు మొత్తం తుప్పుపట్టి ఎక్కడానికి కూడా విలు లేకుండా, మొత్తం బీటలుబారింది.ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పాఠశాలకు వస్తున్న విద్యార్థులు భోజనం చేసిన తరువాత అక్కడ చేతులు కడగాలి అంటేనే కూలిపోతుందనే భయం విద్యార్థుల్లో పట్టుకుంది. ఏది అయినా జరిగితే మా పిల్లల భవిష్యత్ ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకొని పిల్లలకు ఆటంకం కలుగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముగిసిన పోషన్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమాలు





నార్పల,(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు గత మూడు రోజుల నుండి జరుగుతున్న ఏంటి పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి. మూడవ రోజైన చివరి రోజున శిక్షణ కార్యక్రమంలో భాగంగా పిల్లలలో వివిధ వైకల్యాలు మరియు వాటి ప్రారంభ లక్షణాల గురించి శిక్షణను ఇవ్వడం జరిగింది. నవ చేతన అనగా మూడు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల సంరక్షణ మరియు ఉద్దీపన కోసం భవిష్యత్తు మార్గదర్శకాలను ఎలా రూపొందించాలో హాలో అంగన్వాడీలకు తెలియజేయడం వంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను సిడిపిఓ భారతి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు రాజమణి, సునాలిని, మధుశాలిని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాలకు మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు అందరూ హాజరయ్యారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన వ్యవసాయ విద్యార్థిని లేఖన...



అశ్వారావుపేట, (జనం రిపోర్టర్) ::వికసిత భారత్ యూత్ పార్లమెంట్ కు స్థానిక వ్యవసాయ కళాశాల బి.యస్.సి. అగ్రికల్చర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కే.లేఖన జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కి ఎంపికయింది. ఈ నేపద్యంలో శనివారం కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు కే.లేఖన కు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్ లేఖనను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు నేటి పోటి ప్రపంచంలో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడె వివిధ






నైపుణ్యాలు ఖచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. మిగిత విద్యార్థులు కూడా ఇదే స్ఫూర్థితో ముందుకు సాగాలని కోరారు. కళాశాల జాతీయ సేవా పథకం విభాగం డా. ఎమ్. రాంప్రసాద్ మరియు డా.టి. శ్రావణ్ కుమార్ ఈ సెలెక్షన్స్లో విద్యార్థులు పాల్గొనడానికి ప్రోత్సహించి సమన్వయపరిచారు .

## సిబార్ ఆధ్వర్యంలో జాతీయ దంత వైద్య సదస్సు






పెదకాకాని (జనం రిపోర్టర్) :డిపార్టెన్స్ ఆఫ్ ఓరల్ మెడిసిన్ సిబాల్ దంత వైద్య కళాశాల గుంటూరు వారి ఆధ్వర్యంలో విజయవాడలోనీ పెన్యూ కన్వర్షన్ సెంటర్ నందు జాతీయ ట్రీపుల్ ఓ కాన్ఫరెన్స్ మార్చి 21న ఘనంగా ప్రారంభమైంది డాక్టర్ .టి. కృష్ణ బాబు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ముఖ్య అతిథిగా విచ్చేసి కాన్ఫరెన్స్ ను ప్రారంభించారు డాక్టర్. కె. రంగనాథన్ సెక్రెటరీ అంతర్జాతీయ ఓరాల్ పదాలజీ అసోసియేషన్ గౌరవ అతిథిగా విచ్చేసి అభినందనలు తెలియజేశారు డాక్టర్. రవికిరణ్. ఆర్గనైజర్ చైర్మన్ స్వాగతోపన్యాసం కావించారుముఖ్య అతిథి డాక్టర్. టి.కృష్టబాబు మాట్లాడుతూ సిబాల్ దంత వైద్య కళాశాల వారు జాతీయ కాన్ఫ లెన్స్ ను నిర్వహింస్తూన్నాందుకు అభినందించారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నోటి.రొమ్ము.మరియు గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ట్లు తెలిపారు ఓరల్ మెడిసిన్ ఓరల్ సర్జరీ డిపార్ట్మెంట్ సంయుక్తంగా నోటి క్యాన్సర్ నివారణలో కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కాన్ఫరెన్స్లు దేశం నలుమూలల నుండి 500 వరకు ఓవరాల్ మెడిసిన్ ఓరల్ పథాలజి ఓరల్ సర్జరీ నిపుణులు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు ఓవరాల్ క్యాన్సర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఓరల్ మెడికల్ మరియు రేడియాలజీ ఓరల్ సర్జరీ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు మరియు శాస్త్రవేత్తలు వక్తలు విచ్చేసి వారి అనుభవాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో ఇండియన్ అకాండము ఆఫ్ ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ కార్యదర్శి డాక్టర్ శివప్రసాద్ ట్రెజరర్ డాక్టర్ అవినాష్ తేజస్విని ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ డాక్టర్ సమత ట్రెజరర్ డాక్టర్ సేతు మంజుషా మంజుష సైంటిఫిక్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు నాయక్ సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు. ప్రభుత్వం అండగా ఉంటుంది ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



చొప్పదండి, (జనం రిపోర్టర్) :చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మండల కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ..రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వ పరంగా వారికి తగిన సహాయాన్ని అందచేసేలా కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, తోడెటి డేవిడ్, మావురపు రాములు, కడారి శంకర్, గుంటి స్వరూప, చుప్ప శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్,రమణ రెడ్డి, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, దొంగరిరమేష్, మారం శ్రీనివాస్, కూకట్ల తిరుపతి, నల్లాల అఖిల్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,ఎండి రజాక్, విద్యాసాగర్, కల్లెపెల్లి అజయ్ బాబు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుదారులు చెల్లించాల్సిన రుసుం లో ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి....

-జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ....





రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 22. ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుదారులు చెల్లించాల్సిన రుసుం లో ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఎల్ ఆర్ ఎస్ లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెలాఖరుతో గడువు ముగియనున్నందున ధరఖాస్తుదారులు త్వరపడాలని అన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి, నిర్ణీత రుసుం చెల్లించినట్లయితే వె%శీ%టనే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ ప్రసాద్ , పట్టణ ప్రణాళికా విభాగం అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన టీపీసీసీ చైర్మన్ నాగరాజు గౌడ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని రోజా లో ఉన్న ముస్లిం సోదరులకు శనివారం డిసిసి అధ్యక్షులు అయూబ్ ఖాన్ శనివారం పట్టణంలోని జామియా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లింలంతా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు మహంకాళి విష్ణు, తిరుమలేష్, ఏ కే వెంకటేశ్వర్ రెడ్డి, కుమ్మరి బాలస్వామి, పోసిరి గారి విష్ణు, లక్ష్మీ కాంత్ రెడ్డి, గద్దం శ్రీకాంత్, రాకేష్ గౌడ్, నాగు నాయక్, హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి అక్రమ తరలింపుపై అధికారులు చర్యలు చేపట్టాలి.





పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు మండలం పెదపాలెం గ్రామ శివారులో ఇటీవల అక్రమ మట్టి తవ్వి తరలింపుపై విచారణ వేగవంతం చేసి సహజ సిద్ధమైన సాగునీటి పులగ కాలువను పరిరక్షించాలని గ్రామ రైతులు శనివారం మీడియా ముందు ఆరోపించారు. రాత్రి వేళల్లో పెద్దపెద్ద లారీలలో అధిక బరువు తో మట్టి తరలించటంపై పులగ కాలువ కోసుకుపోయి బలహీన పడిందని ఆరోపించారు.ఖరీఫ్ సీజన్లో పంటలు ముంపుకు గురవుతాయని రైతులు ఆవేదన చెందారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లో అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి



పొన్నూరు (జనం రిపోర్టర్) :తూ.గో.జిల్లా నల్లజర్ల గాంధీనగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు నియోజకవర్గ కన్వీనర్ మహమ్మద్ ఖాసిం డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా పదేపదే ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ నిర్మాత రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించడం భారతీయులుగా మనకు మనమే అవమానించుకోవడం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటువంటి ఘటనలకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని సూచించారు.

# పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి నష్టపోయినా ప్రతి ఎకరాకు 10 వేలు ఇవ్వాలి

కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దొంతిసారపు సంపత్



చొప్పదండి, (జనం రిపోర్టర్) :శుక్రవారం రోజున కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దొంతిసారపు సంపత్ అన్నారు.మండలంలోని రుక్మాపూర్ లో శుక్రవారం రోజు కురిసిన వడగ%శీ%డ్ల వాన తో నష్టపోయిన మొక్క జొన్న,వరి పంటలను పరిశీలించవలసిందిగా ఏ ఓ అధికారిని కోరగా ఫీల్డ్ పరిశీలించిన వ్యవసాయ అధికారి కవిత పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.అనంతరం రైతులకు కలిసి సంపత్ మాట్లాడుతూ....నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరకు 10 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి దర్నాలు, రైతు దీక్షలు చేపడుతామని దొంతిసారపు సంపత్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో

## నేడు కేంద్రమంత్రి పెమ్మసాని పొన్నూరు రాక..



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు అంజుమన్ కమిటీ నూతన ప్రమాణ స్వీకారోత్సవానికి కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరవుతారని అంజుమన్ కమిటీ నూతన అధ్యక్షుడు మక్బుల్ బేగ్ శనివారం ఒక పర్యటనలో తెలిపారు. పొన్నూరు పట్టణంలోని షాదీఖానాలో జరిగే ఈ నూతన ప్రమాణ స్వీకారోత్సవం లో స్థానిక శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో పాటు పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు మార్కండేయ బాబు, గుంటూరు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, మాజీ శాసనమండలి చైర్మన్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, వక్స్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పలువురు కూటమి శ్రేణులు పాల్గొంటారని తెలిపారు.

## అమరచింత ఎనిమిదవ వార్డులో తాగునీటికి కటకట



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఎనిమిదో వార్డులో నీటి ఇద్దరితో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ప్రపంచ జల దినోత్సవం రోజున ఈ దృశ్యం ఎనిమిదవ వార్డులోని పాత సంత బజారులో కనబడింది. శనివారం కాలనీకి వచ్చిన నీటి ట్యాంకర్ కు కాలనీవాసులు తాగునీటి కోసం ఎగబడ్డారు. అసలే వేసవికాలం తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న సంత బజార్లో పాత బోర్ ను రిపేర్ చేస్తే తమకి కష్టాలు ఉండేవి కావని మహిళలు అన్నారు. యాంకర్ నీళ్లే తమకు దిక్కయ్యాయని అవి కూడా సరిపోవటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్ స్పందించి పాతబోరును రిపేరు చేయాలని కాలనీవాసులు కోరారు.

## పొజిషన్ సర్టిఫికెట్లకు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర (జనం రిపోర్టర్) :మడకశిర పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దళితులకు ఇల్లు స్మశాన వాటిక లేని గ్రామాలు ఉండకూడదు వారితోపా బీసీలకు కూడా వసతి గృహం ఐదు మండలాల తహశిల్దార్ లు,పీడీవోలుతో సమావేశం నిర్వహించారు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అధికారుల తో నియోజకవర్గంలో ఉన్న పార్టీలకు అతీతంగా ప్రతి పేద లకు ఇల్లు మంజూరు చేయాలి పొజిషన్ సర్టిఫికెట్లకు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే హెచ్చరిక ముఖ్యంగా గ్రామాల్లో పేదలకు పొజిషన్ సర్టిఫికెట్ జారీ విషయంలో వీఆర్వోలు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఇళ్ల మంజూరు విషయంలో ఎవరైనా పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది ని హెచ్చరించారు. పట్టా లేని ప్రతి పేదవానికి ఇళ్ల పట్టా ఇచ్చి తీరాల్సిందేనని పేదవారి సొంతింటి కలను నెరవేర్చా దనికి సహకరించాలని అధికారులకు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి జడ్పిటిసి సభ్యులు అన్ని మండలాల కన్వీనర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,




సింగనమల ( జనం రిపోర్టర్ ) : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం (దిశ)వారి ఆదేశాల మేరకు ఐ.సి.టి.సి వారు మరియు లింక్ వర్కర్ స్కీమ్ వారు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యం లో అనంతపురం జిల్లా శింగనమల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో ఐఈసి పోస్టర్లు మరియు ఫోమ్ బోర్డ్స్ విడుదల చేశారు. ఇందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ డా.చంద్రకళ మరియు డా.ప్రవీణ్ గారు మాట్లాడుతూ ఎచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ హెచ్. ఐ. వి. ఎలా వస్తుంది, ఎలా రాదు, వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. అలాగేఐ.సి.టి.సి కౌన్సిలర్ వేంకటపతి మాట్లాడుతూ



నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అలాగే హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారిని వివక్షత కి గురిచేయకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డా.ఆంజనేయులు, డా.శ్రీరంగ నాయకులు, డా.పుష్పలత, హెడ్ నర్స్ వరలక్ష్మీ, స్టాఫ్ నర్స్ వహీదా బీ, పార్వతీ, జోష్నా, ల్యాబ్ టెక్నీషియన్ గీతాదేవి మరియు సురేష్, ఐ.సి.టి.సి కౌన్సిలర్ వేంకటపతి, టీబీ సూపర్వైజర్ ఉమాదేవి, డీ ఆర్ పి రమేష్ యాదవ్,లింక్వర్కర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# రామగుండం నియోజకవర్గాన్ని టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలి...

అసెంబ్లీలో ప్రస్తావించిన శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 22. రామగుండం నియోజకవర్గం పరిశ్రమలకు, ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ మేరకు అసలే అసెంబ్లీలో ఎమ్మెల్యే ఈ విషయాలను ప్రస్తావించారు. రామగుండం నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నిరంతరం 5 టీఎంసీల నీరు ఉంటుందని అన్నారు.ఇదే ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు, తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.అంతేకాకుండా రాముని గుండాల గుట్ట, త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది పరీవాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయన్నారు.మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7 ఎల్ ఇ పి బొగ్గు గనిని మైనింగ్ టూరిజం గా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం మూసివేశారన్నారు. దానిని యధావిధిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పారా గ్లైడింగ్, హాట్ బెలూన్స్, మైనింగ్ టూరిజం టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నది ప్రాంతంలో బోటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కోరారు.

## 8,3 కోట్ల రూపాయలకు తో వంతెన నిర్మాణం కు శంకు స్థాపన



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : నిజాంపట్నం మండలం చెక్క వారి పాలెం నుండి కొమరోలు కాల్వపై రూ8,20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వంతెనకు రాష్ట్ర రెవెన్యూశా ఈఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు నర్రా మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి తీర ప్రాంతమైన ఈ చెక్క వారి పాలెం మరియు కొమరవోలుకి రాకపోకలు మరియు వ్యవసాయ భూమి, ఆక్వా సాగుకి రాకపోకులకు ఇబ్బందికరంగా ఉండటంతో ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ మా ఇబ్బందులు ఎవరూ పట్టించుకోలేదని



కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సారవతో ఈ వంతెన ప్రారంభమైందని ఈ ప్రాంత ప్రజలందరూ మంత్రి అనగానికి రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ డెల్టా తాగునీటి ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధరరావు, రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, సాగునీటి సంఘ అధ్యక్షులు రాగం కళ్యాణ్, టిడిపి నాయకులు నల్లపాటి ఎల్లయ్య, ప్రజ్ఞం చెక్క వారి పాలెం కోమరవోలు గ్రామ పెద్దలు ఉన్నారు.

# రామగుండం,తెలంగాణ ఎన్టిపిసి లో ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా రుపుకున్నారు.....





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చి 22. రామగుండం, తెలంగాణ (ఆర్ అండ్ టి)ఎన్టిపిసి లో ప్రపంచ నీటి దినోత్సవాన్ని, నీటి పరిరక్షణ, అవగాహనను ప్రోత్సహించే లక్ష్యంతో అర్థవంతమైన సంఘటనల శ్రేణితో గుర్తించి, ఈ వేడుక యొక్క ముఖ్యాంశం నీటి సంరక్షణపై ఆన్లైన్ సలహా రచన పోటీ,రామగుండం,




తెలంగాణ ఎన్టిపిసి సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది, ఉద్యోగుల జీవిత భాగస్వాములు, ఒప్పంద కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.సాంప్రదాయంగా దీపం వేడుకతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ఇతర విశిష్ట ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అలోక్ కె త్రిపాఠి, జిఎం (ఓ అండ్ ఎం) రామగుండం , ఎర్ దాష్ జిఎమ్ (ఓ అండ్ ఎం) తెలంగాణ, కెసి సింఘా రాయ్, జిఎమ్ (ఆపరేషన్స్) ఉన్నారు.వేడుకల్లో భాగంగా, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎప్రిటిఐ) లో చీఫ్ సైంటిస్ట్, టెక్నికల్ కన్సల్టెంట్ డాక్టర్ ఎన్. రీవీంధర్ జ్ఞానోదయ అవగాహన చర్చను అందించారు. డాక్టర్ రీవీంధర్ "నీటి యొక్క ప్రాముఖ్యత, ప్రపంచ నీటి దినోత్సవం యొక్క ప్రాముఖ్యత" పై మాట్లాడారు, స్థిరమైన నీటి నిర్వహణ, పరిరక్షణ పద్ధతుల యొక్క కీలకమైన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో బహుమతి పంపిణీ వేడుకతో ముగిసింది, సూచనల రచన పోటీలో పాల్గొనేవారు పంచుకున్న ఆలోచనాత్మక రచనలు, వినూత్న ఆలోచనలను గుర్తించింది.ఎన్టిపిసి ఆర్ అండ్ టి పర్యావరణ నాయకత్వాన్ని ప్రోత్సహించడానికి, దాని ఉద్యోగులు, సమాజంలో సుస్థిరత సంస్కృతిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. ఇలాంటి సంఘటనలు అవగాహన పెంచడమే కాక, మరింత నీటి సురక్షితమైన భవిష్యత్తు వైపు సామూహిక చర్యను ప్రేరేపిస్తాయి అని తెలిపారు.

## చెరుకు అభివృద్ధికి ఈ సీజన్లో సబ్సిడీలు కొనసాగించాలి

## కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే రాజన్న





కొత్తకోట వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్):కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజమాన్యం వచ్చే సీజన్ కు కోతలకు సరిపడు లేబర్ బంటాలను అడ్వాన్సులు ఇచ్చి చెరుకు అభివృద్ధికి సబ్సిడీలను కొనసాగించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే. రాజన్న యాక్టర్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం పరిధిలోని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం కేఎస్ఎల్ ఈడి రవికుమార్, జిఎం రూపేష్ కుమార్, డీసీఎం కేవెస్ మురళి, అడ్వైజర్ ప్రసాద్ లతో కే రాజన్న చెరుకు రైతులతో కలిసి సమస్యలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యాజమాన్యంతో కే రాజన్న సమస్యలపై మాట్లాడుతూ అధిక టన్నేజి వచ్చేటట్లు అధికారులు కృషి చేయాలన్నారు. కోతలకు సరిపడే బంటాలకు అడ్వాన్సులు ఇచ్చి రైతులకు 30 రోజుల్లో కాకుండా 14 రోజుల్లో బిల్లులు చెల్లించాలన్నారు. చెరుకు రవాణా సమయంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించి 24 గంటలు రవాణా జరిగేటట్లు చూడాలని విన్నవించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యాజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వాసారెడ్డి, సహాయ కార్యదర్శి తిరుపతయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్):శనివారం కలెక్టరేటలోని సమావేశం మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను విజవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే జీవిత చరిత్రలు తెలుసుకునే విధంగా చిత్ర, నాటక ప్రదర్శన ద్వారా తెలిపే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఎస్సీడీడబ్ల్యూఓ మల్లేశం, డిఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డిఐఓ శంకర్ నాయక్, దళిత సంఘాల నాయకులు రాజలింగం, కృష్ణయ్య, నర్సింలు, రామచంద్రయ్య, అశోక్ కుమార్, జగదీశ్వర్, మల్లేశం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోండి..!!

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్):జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించి, గతంలో నమోదు అయి పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.ఇట్టి సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బెట్టింగ్, జూదం, మరియు ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.



పెండింగ్లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో తీసుకుని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు, పిల్లలపై అఘాయిత్యాలు, మరియు సైబర్ నేరాలకు సంబంధించి వేగంగా దర్యాప్తు జరిపి న్యాయం కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రమాదాలకు కారణాలు విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎర్రమట్టి ఇసుక, గుట్కా, మరియు పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందిన సందర్భంలో వెంటనే దాడులు నిర్వహించి, కేసులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల్లో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కల్పించడానికి, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీటీవీ లు నేరాల నిరోధకతకు ఎంతగానో ఉపయోగపడుతాయి అని ఇట్టి విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, ఓపెన్ బుజింగ్, మరియు వాహనాల తనిఖీలు నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం నిఘా పెట్టి నేరాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేసులలో నిందితులకు త్వరగా శిక్షలు విధింపచేయించేందుకు కోర్ట్ మానిటరింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఫంక్షనల్ వర్టికల్ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , పరిగి డిఎస్పి శ్రీనివాస్, తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి , డిసిఆర్బి డిఎస్పి జానయ్య, జిల్లా ఇన్స్పెక్టర్ లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎకనామిక్స్ లో బుర్రి నిర్మలకు డాక్టరేట్ ప్రధానం



పెదకాకాని ( జనం రిపోర్టర్): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగంలో "యాన్ ఎకనామిక్ ఎనాలసిస్ ఆఫ్ డైరీ ఫార్మింగ్ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అంశంపై పరిశోధనలు చేపట్టిన బుర్రి నిర్మలకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరిశోధన విభాగపు కోఆర్డినేటర్ డాక్టర్ పి సుధాకర్ తెలిపారు. ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబు ఆమెకు పరిశోధన పర్యవేక్షకులుగా వ్యవహరించారు. డాక్టర్ నిర్మల ఏసీ కళాశాలలో ఎకనామిక్స్ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్రి నిర్మలను, అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ ఎంపీపీ అభ్యర్థిగా పెసరమల్లి రమాదేవి.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్) : మండల ముఖ్య నాయకుల సమావేశంలో ప్రకటించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిన నాయకులు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అందరికి అవకాశాలు వస్తాయని, కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన కానీ ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి కి ఆదరణ తగ్గలేదని ఎక్కడికి వెళ్ళినా జనం నిరాజనం పడుతున్నారని అన్నారు.మళ్లీ మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడం కోసం పని చేస్తామని చెప్పారు.మన ఎంపీపీ అభ్యర్థి పెసరమేల్లి రమాదేవి కు అందరూ మద్దతు తెలపడం సంతోషకరం అని అన్నారు.ఈ సమావేశంలో నందిగామ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసి నాయకులు పాల్గొన్నారు.

# తుంపెరలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ




నార్పల(జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో గల తుంపెర గ్రామంలో మైనర్ బాలికల పైన ప్రస్తుతం జరుగుతున్న లైంగిక నేరాలకు సంబందించిన లైంగిక నేరాల పిల్లల రక్షణ చట్టం 2012 ( ఫోక్సో) గురించి న్యాయ విజ్ఞాన సదస్సును ఆర్డిటి స్కూలు నందు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ఎనిమిదవ జిల్లా జడ్జ్ జస్టిస్ బి. సాదుబాబు అధ్యక్షత వహించారు. లైంగిక నేరాల గురించి, వాటికి సంబంధించిన చట్టాల గురించి జిల్లా న్యాయమూర్తి హాజరైన గ్రామ ప్రజలందరికీ క్లుప్తంగా వివరించడం జరిగింది. ఎవరైనా 18 సంవత్సరముల లోపు ఉన్న బాలికల పైన అత్యాచారం చేసిన, అసభ్యంగా ప్రవర్తించిన, శారీరకంగా వేధించిన వారికి జీవితాంతం జైలు శిక్ష పడుతుందని, ఇందులో ఏ ప్రభుత్వ అధికారి ఉన్నాకూడా వారికి 20 సంవత్సరముల జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసమూర్తి, సిడిపిఓ భారతి, ఎంపీడీవో గంగావతి, ఈ ఓ ఆర్ డి శైలజా రాణి, ఏపీవో తిప్పమ్మ, ఏపిఎం తిప్పమ్మ, ఎస్సై సాగర్, ఏఎస్ఐ నాగరాజు, గ్రామ సచివాలయ కార్యదర్శి కీర్తన, వీఆర్వో వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏవండి పోలీసులు గట్టి భద్రత ఆచార్యలకు చేపట్టారు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com